

రూరల్ మండలంలో జరిగిన ప్రచార సభలో మాట్లాడుతున్న పొంగులేటి...(వార్త 14లో)


# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం - మహబూబాబాద్

బుధవారం | 08 | నవంబర్ | 2023 | పేజీలు : 14


# కాంగ్రెస్‌లో అసంతృప్తి జ్వాలలు...

- తిరుగుబాటు దిశగా పలువురు నేతలు
- రాజీనామా చేసిన మాజీ ఎంఎల్ఏ తాటి
- కన్నీటిపర్వంతమైన ఎడవెల్లి కృష్ణ
- సంభాని అనుచరుల మూకమ్మడి రాజీనామా
- రెబల్‌గా బరిలో ఉంటామన్న మానవతారాయ్ అనుచరులు

**ఖమ్మం, నవంబర్ 7(మనం బ్యూరో):** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌లో అసంతృప్తుల జ్వాలలు మిన్నంటాయి. ఇన్నేళ్లుగా పార్టీనే నమ్ముకొని జెండా మోస్తే అన్యాయం జరిగిందంటూ పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తగూడెం టికెట్ ఆశించి భంగపడిన ఎడవల్లి కృష్ణ కాంగ్రెస్ రెబల్‌గా నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. అక్కడ సీపీఐకి కేటాయించడంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అశ్వారావుపేట టికెట్ తనకు దక్కకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. సత్తుపల్లి అసెంబ్లీ టికెట్ మానవతారాయ్‌కు కేటాయించకపోతే కాంగ్రెస్ రెబల్‌గా పోటీకి నిలుపుతామని ఆయన అభిమానులు ప్రకటించారు. మాజీ మంత్రి సంభానికి సత్తుపల్లి టికెట్ రాకపోవడంతో ఆయన అనుచరులు మూకుమ్మడి రాజీనామాలు చేశారు.

మూడో జాబితా ప్రకటించడగానే కాంగ్రెస్‌లో అసంతృప్తులు బయటపడ్డాయి. కొత్తగూడెం సీటు సిపిఐకి కేటాయించడంతో అక్కడి కాంగ్రెస్ నేత ఎడవెల్లి కృష్ణ కన్నీటి పర్వంతమయ్యారు. ఇన్నాళ్లూ పార్టీని నమ్ముకున్నందుకు ఇదేనా బహుమానం అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాల్వంచలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తాను సేవ చేశానని, కార్యకర్తలకు అండగా ఉన్నానని, ఇప్పుడు పొత్తులో భాగంగా సిపిఐకి కేటాయించడం సరికాదని పేర్కొన్నారు. రెబెల్‌గా బరిలోకి దిగుతానని పేర్కొన్నారు. ఎడవెల్లి మాదిరిగానే టికెట్ ఆశించి భంగపడిన నాగ సీతారాములు, పోట్ల నాగేశ్వరరావు అసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా సిపిఐకి కేటాయిస్తారా లేదా అనేది *14లో..*



# నీకు ఓటు వేసినోడికే ఓటు ఉండాలా..

**నీకు వేస్తే మంచి ఓటు.. లేదంటే దొంగ ఓటా... మతి భ్రమించి మాట్లాడుతున్న తుమ్మల ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ..**

వివరాలు 5 లో

# ప్రచారంలో దూసుకుపోతున్న తుమ్మల

- ఆత్మీయ సమ్మేళనాలు, రోడ్‌షోలు
- కాంగ్రెస్ పథకాలు వివరిస్తూ...
- ఖమ్మం పట్టణ ప్రజలకు అభయమిస్తూ...
- సాగుతున్న తుమ్మల ప్రచారం
- కలిసొస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



**ఖమ్మం, నవంబర్ 7(మనం బ్యూరో):** ప్రచారంలో మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు దూసుకుపోతున్నారు. అటు ఆత్మీయ సమ్మేళనాలతోనూ, ఇటు రోడ్‌షోలతో జనంలోకి తుమ్మల వెళ్తున్నారు. కాంగ్రెస్ పథకాలను వివరిస్తూ, ఖమ్మం పట్టణ ప్రజలకు అభయమిస్తూ ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు ఐక్యంగా కలిసిరావడం తుమ్మలకు ప్లస్ అవుతోంది.

కాంగ్రెస్ టికెట్ దక్కినప్పటి నుండి తుమ్మల ప్రచారంలో ముందున్నారు. పాత నేస్తాలను కలుస్తూనే బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ప్రచారం సాగిస్తున్నారు. ముఖ్యంగా ఖమ్మం పట్టణంలో నెలకొన్న వాతావరణాన్ని వివరిస్తూ...తాను గెలిస్తే అన్నీ సరి చేస్తానంటూ ప్రజలకు అభమిస్తున్నారు. గతంలో తాను చేసిన పనులు వివరిస్తూ తుమ్మల ముందుకు పోతున్నారు. ఖమ్మం పట్టణంలో చేసిన అభివృద్ధి పనులు వివరించడంలో ఆయన సఫలీకృతులయ్యారు. ముఖ్యంగా తాగునీటి సమస్య పరిష్కారానికి ఆయన చేసి కృషిపై పట్టణంలో చర్చ జరుగుతోంది.

**టిడిపి నాయకుడిని కలిసిన తుమ్మల**

టిడిపి నాయకులు కూరపాటిని తుమ్మల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఎన్నికల్లో తన గెలుపునకు సహకరించాలని కోరారు. పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా కూరపాటి తుమ్మలకు తెలిపారు.



**28వ డివిజన్ కార్పొరేటర్ చేరిక**

కాంగ్రెస్‌లోకి 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల విజయలక్ష్మీ, గజ్జల వెంకన్న మంగళవారం చేరారు. ఈ తుమ్మల క్యాంప్ కార్యాలయంలో తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

# ఆ ముగ్గురు... కలిసొస్తారా....!

## ..రాగమయికి 'చేయి'ందిస్తారా..? ...టికెట్ ఖరారుతో ఉత్కంఠకు తెర

**కల్లూరు నవంబర్ 07( మనం న్యూస్):** ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటినుండి సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ ఎవరికి దక్కుతుందోనని ఉత్కంఠతతో ఎదురుచూస్తున్న నియోజకవర్గ ప్రజల ఆలోచనలకు ఎట్టకేలకు తెరపడింది. కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల మూడవ జాబితాలో డాక్టర్ మట్టా రాగమయి పేరు ఖరారు చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు స్వీట్ల పంపిణీతో సంబరాలు చేసుకున్నారు. కానీ నియోజకవర్గంలో మాజీమంత్రి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు సంభాని చంద్రశేఖర్, టీపీసీసీ ప్రధాన రాష్ట్ర కార్యదర్శి మానవతారాయ్, మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రచార కోర్ కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడిగా తన ఉద్యోగానికి రాజీనామా చేసి సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న కొండూరు సుధాకర్, మాజీ ఖమ్మం పార్లమెంట్ సభ్యురాలు రేణుకా చౌదరి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి దంపతులు ఎవరికి వారే టికెట్ తో సంబంధం లేకుండా నియోజకవర్గ మొత్తం కలియ తిరుగుతూ ప్రజాదారణతో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నాలు చేశారు. టికెట్ ఆశించి చేశారా? లేక పార్టీ అభివృద్ధికి కృషి చేశారా? అన్నది పక్కన పెడితే బరిలో ఉండాలనేది ప్రతి ఒక్కరి ఆకాంక్షగా అన్నట్లుగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీలో బీఫామ్ కోసం పోటీపడే ఆశావాహులు ఎక్కువగా ఉండటంతో పార్టీ టికెట్టు ఆశించి బరిలో ఒకే ఒక్కరు ఉన్నచోట మొదటి విడతలోనే అభ్యర్థులను ప్రకటించింది. ఇద్దరు లేక ముగ్గురు ఉన్నచోట రెండో జాబితాలో బిఫామ్ లు ఇచ్చింది. ముగ్గురు అంతకుమించి పోటీలో ఉన్న 19 మంది అభ్యర్థుల జాబితాను ఆచితూచి ప్రకటించడం కోసం కొంత ఆలస్యమైనది. ఇప్పటికే అధికార పార్టీ నలుగురు అభ్యర్థులను మినహాయించి మొత్తం సీట్లు ప్రకటించి విస్తృతంగా ప్రచారం చేసుకుంటూ ప్రజల్లోకి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. ఈ క్రమంలో తమ అభ్యర్థి ఎవరన్నది అర్థం కాక అయోమయంలో వర్గాలుగా ఉన్న కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు తమ పార్టీ నాయకుడెవరన్నది తేల్చుకోలేక సందిగ్ధంలో ఉన్నారు. ప్రచారంలో మాత్రం మా నాయకుడే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తాడని ధీమా వ్యక్తం చేశారు. ఎవరేమి చేసిన కాంగ్రెస్ మేనిఫెస్టోని ప్రజలకు వివరించడంలో మాత్రం రాజీ పడలేదు. తమ ఛాయశక్తుల ఎవరికి వారే పార్టీ టికెట్ దక్కించుకనేందుకు సర్వ ప్రయత్నాలు చేశారు. ఎట్టకేలకు పార్టీ టికెట్ ఎవరికి దక్కుతుందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్న నియోజకవర్గ ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రజాభిప్రాయ సేకరణతో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ మట్ట రాగమయి కు టికెట్ కాంగ్రెస్ అధిష్టానం కేటాయిం చింది. టికెట్ అయితే ప్రకటించారు. కానీ మిగతా ఆ ముగ్గురు వీరితో కలిసొస్తారా? అన్నదే ప్రశ్న. తుక్కగూడలో రాహుల్ గాంధీ సమావేశానికి ఖమ్మం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా ఇన్చార్జి నసీంఖాన్ అధ్యక్షతన సత్తుపల్లి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మట్ట దయానంద్, మానవతారాయ్ వర్గాల మధ్య గలాట జరిగిన వీడియో వైరల్ అయిన సంగతి అందరికీ విధితమే. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సత్తుపల్లి నియోజకవర్గాన్ని అంటిపెట్టుకొని తిరుగుతున్న సీనియర్ నాయకులు మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ వర్గీయుల్లో బహిర్గతం



కానప్పటికీ అసహనం వ్యక్తం చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. విద్యార్థినేతగా, ఉద్యమకారుడుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న మానవతరాయ్ గత కొంతకాలంగా నియోజకవర్గంలో పార్టీ కోసం పనిచేస్తున్నాడు. మరోవైపు పొంగిలేటి,మట్టా మధ్య సఖ్యత కుదరక తన ముఖ్య అనుచరుడుగా కొండూరి సుధాకర్ ను సత్తుపల్లి బరిలోకి తీసుకొచ్చాడనేది చర్చ. ఉద్యోగానికి రాజీనామా చేసి గత కొంతకాలంగా నియోజకవర్గంలో పార్టీ ప్రచారం చేస్తున్నారు. మట్ట రాగమయికి టికెట్ ఖరారు కావడంతో ఎవరి దారేటనేది చర్చనీయాంశంగా మారింది. తనని నమ్ముకున్న కార్యకర్తలతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తున్నారని తెలియ వచ్చింది. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు టికెట్ తో సంబంధం లేకుండా పార్టీ కోసం పని చేస్తారా? రెబల్ గా బరిలో ఉంటారా? పొంగులేటి శపథం పదికి పది కోసం పనిచేస్తారా? అగ్ర నాయకులు తుమ్మల, పొంగిలేటి వీళ్ళను ఎలా బుజ్జగిస్తారు?. సమన్వయంతో పని చేసే అవకాశాలున్నాయా?కొందరు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు మాత్రం మా మధ్య ఎన్ని విభేదాలు ఉన్నా మేమంతా ఒకటే.. పార్టీ కోసమే పని చేస్తామని అంటున్నారు. ఇన్ని విభేదాలు మధ్య సఖ్యత కుదురుతుందా? పార్టీ కోసం పనిచేస్తారా? వేచి చూడాల్సిందే...

## నేడు కాంగ్రెస్ లోకి శెట్టిపల్లి

### – భట్టి, పొంగులేటి సమక్షంలో చేరిక

**ఏన్కూరు, నవంబర్ 7 (మనం న్యూస్):** ఏన్కూరు సొసైటీ అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు నేడు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కమ్మవారి కల్యాణ మండపంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సుమారు 1200 మంది కార్యకర్తలతో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. గత నెలలో శెట్టిపల్లి సతీమణి ఏన్కూరు ఎంపీటీసీ శెట్టిపల్లి రాధమ్మ వెన్ను నొప్పికి ఆపరేషన్ చేయించుకోగా ఆమెను పరామర్శించడానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లఒడ్డులోని వారి ఇంటికి వెళ్లారు. ఆ సమయంలోనే పొంగులేటి శెట్టిపల్లిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అయితే తన ప్రజల, కార్యకర్తల, అభిమానుల నిర్ణయాలను తీసుకున్న శెట్టిపల్లి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించారు.



## రాందాస్ కు వైరా టికెట్ పట్ల హర్షం

**కారేపల్లి రూరల్, నవంబర్ 7 (మనం న్యూస్):** వైరా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా రాందాస్ నాయక్ ఎంపిక పట్ల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి ప్రతాప్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కోట మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గ ప్రజలు ఎదురుచూస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బరిలో ఉండడం సంతోషకరమైన విషయం అన్నారు. కాంగ్రెస్ గుర్తు కోసం ప్రతి ఎన్నికలలో ఎదురుచూసి నిరాశ చెందిన ప్రతి కార్యకర్త ఈ దఫా కాంగ్రెస్ బరిలో ఉండటంతో ఆనందోత్సాహలు



వెల్లిబుచ్చుతున్నారని పేర్కొన్నారు. అభ్యర్థిత్వం ఖరారు అయిందని, జరగబోయేది కాంగ్రెస్ అభ్యర్థి గెలిపినన్నారు. అనంతరం వానసంచ కాల్చి మిఠాయిలు పంచుకుని సంతోషం వ్యక్తం చేశారు.

## అకాల వర్షంతో వరి పంటకు తీవ్ర నష్టం

**కారేపల్లి, నవంబర్ 7 (మనం న్యూస్) :**



సింగరేణి మండలం లో పలు ప్రాంతాల్లో సోమవారం రాత్రి కురిసిన భారీ అకాల వర్షంతో వరి, పత్తి పంటలకు అపార నష్టం చేకూరింది. ఖరీఫ్ సీజన్లో వరి సాగు చేసిన రైతుల పైర్లు ఏపుగా ఎదగడంతో ఆనందంతో ఉన్నారు. అకాల వర్షంతో నేలకు ఒరగడంతో అన్నదాత ఆందోళన వెల్లిబుచ్చుతున్నాడు. మండల పరిధిలోని పోలంపల్లి, మాదారం, పేరుపల్లి గ్రామాల్లో వరి పైరు నేలకొరిగి నీళ్లలో పడిపోవడంతో రైతులు వాటిని సరిచేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అదేవిధంగా అనేక ప్రాంతాల్లో పంట పొలాల్లో గాలి వర్షం ప్రభావం వరి పొలాల్లో పడిపోయి నష్టాన్ని మిగిల్చింది. చాలా ప్రాంతాల్లో వరి పంట నెలకొరగడంతో పాటు పంటపొల్లాలోకి నీరు వచ్చిచేరడంతో ఇప్పట్లో వరికోత యంత్రం సహాయంతోపంటలను కోసే అవకాశం కూడా లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. మొక్కజొన్నపంట కూడా రంగుమారే అవకాశం ఉందనీ, ఇదిధరపై ప్రభావం పడేలా ఉందని చెబుతున్నారు . కాగా మెట్ట పంటగా సాగు చేసిన పత్తి దిగుబడి దశలో అకాల వర్షం నష్టాన్ని మిగిల్చింది పత్తి కాయలు రంగు మారడంతో పాటు పత్తి రంగు మారే అవకాశం ఏర్పడింది. కాగా మిర్చి తోటలకు కొంతమేర ఉపయోగకరంగా మారిందని రైతులు సంతోషిస్తున్నారు. గత కొన్ని రోజులుగా గుబ్బ తెగులుతో మిర్చి తోటలో ఎదుగుదల ఆగిపోవడంతో బాధపడే రైతులకు ఈ వర్షం మేలు చేకూరుస్తుందని భావిస్తున్నారు.

## మొక్కల సంరక్షణ ప్రజలందరి బాధ్యత : ఎంపీడీవో ఎం. చంద్రశేఖర్

**కారేపల్లి రూరల్, నవంబర్ 7 (మనం న్యూస్) :**



మొక్కల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఎంపీడీవో ఎం. చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామపంచాయతీలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీలలోని మొక్కలను మంగళవారం ఆయన పరిశీలించారు. ట్రీగార్డులు వంగి ఉండి కొన్ని మొక్కలు వంగి ఉండడంతో, ఆ ట్రీ గార్డులను తొలగించి, మొక్కలకు ఆసరాగా కర్రలను నిలబెట్టి, తాళ్లతో కట్టివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవకోటి మనగడకు ప్రాణాధారమైన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. వాతావరణంలో సమతుల్యత ఉండాలంటే మొక్కలు పెంపకం తోనే సాధ్యమవుతుందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. మొక్కలు నాటడమే కాకుండా అవి సక్రమంగా పెరుగుతున్నాయో లేదో చూడవలసిన బాధ్యత కూడా పంచాయితీ కార్యదర్శులు, సిబ్బందిపై ఉందన్నారు. ఎక్కడైనా మొక్కలు వంగిపోయినట్లున్నా, వాటికి కర్రలు ఆసరాగా సరిచేయాలని, నాటిన మొక్కలకు సక్రమంగా నీరందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అజయ్ కుమార్, సర్పంచ్ హలావత్ ఇందిరా జ్యోతి, పంచాయతీ కార్యదర్శి సీమశ్రీ, గ్రామపంచాయతీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాందాస్ కు టికెట్ పట్ల కాంగ్రెస్ శ్రేణుల హర్షం

**ఏన్కూరు, నవంబర్ 7 (మనం న్యూస్):**



కాంగ్రెస్ పార్టీ సోమవారం రాత్రి విడుదల చేసిన మూడవ జాబితాలో వైరా టికెట్ మాలోతు రాందాస్ నాయక్ కు రావడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సాయి రోహిత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. అనంతరం మండల పరిధిలోని నాచారం శ్రీఅద్భుత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో రాందాస్ నాయక్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే కావాలని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం రవి, నరసింహారావు, భాస్కర్, నరేష్ జాదవ్, పంతగాని నరేష్, సర్దార్ బాబు, శేఖర్, వెంకటేష్, లక్ష్మ నాయక్, కిషన్, గోపి, శ్రీను, రవి, జానయ్య, జయరాజు పాల్గొన్నారు.

# పొత్తు ధర్మాన్ని పాటిద్దాం.. ఉమ్మడి అభ్యర్థులను గెలిపిద్దాం

## ...పాలేరు నియోజకవర్గసమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు భాగం హేమంతరావు




**ఖమ్మం రూరల్, నవంబర్ 7(మనం న్యూస్):** రాష్ట్ర శాసనసభకు జరుగుతున్న ఎన్నికలల్లో సి.పి.ఐ, కాంగ్రెస్పార్టీలు ఉమ్మడి అవగాహనతో పోటీ చేస్తున్నాయని, కాంగ్రెస్,సి.పి.ఐ అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు బాగం హేమంతరావు కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ వారి అధికారాలను దూరం చేయాలని ఆయన తెలిపారు. పాలేరు నియోజకవర్గసమావేశం మంగళవారం ఖమ్మం సి.పి.ఐ కార్యాలయం గిరిప్రసాద్భవన్లో అజ్మీర రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ ..కేంద్రంలోని బిజేపీ విధానాలు దేశభవిష్యత్కు గొడ్డలిపెట్టులా మారయాన్నారు. నియంతాల వ్యవహరిస్తున్న మోడీని గద్దె దించేందుకు దేశంలోని ప్రధాన రాజకీయపార్టీలు ఒక వేదికపైకి వచ్చి ఇండియా పేరుతో కూటమిగా ఏర్పడ్డాయన్నారు. అక్రమంలోనే రాష్ట్రంలోని బి.ఆర్.ఎస్. ఏకపక్ష ప్రజా వ్యతిరేక విధానాల నుంచి తెలంగాణ ప్రజలు బయటప డాలంటే బి.ఆర్.ఎస్ను తప్పక ఓడించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న యువత ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నదని నియామకాలు లేకపోవడం, పేపర్ లీకేజీలు, యువతలో నైరాశ్యాన్ని నింపాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై వస్తున్న సందేహాలు విమర్శలుపై సమాధానంచెప్పుకోలేని స్థితిలో ఉన్నదని వీటన్నింటినేపథ్యంలో కాంగ్రెస్తో కలిసి పనిచేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. పొత్తులో బాగంగా పాలేరునియోజకవర్గంలో కాంగ్రెస్ను బలపర్చాలని, కొత్తగూడెం నుంచి రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పోటీ చేస్తున్నాడని పొత్తుధర్మాన్ని పాటించాలని కాంగ్రెస్, సి.పి.ఐ అభ్యర్థుల గెలుపు కు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితిసభ్యులు సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు కర్నాటి భానుప్రసాద్,మిడికంటి వెంకటరెడ్డి, జిల్లా సమితిసభ్యులు పుచ్చకాయలు కమాలకర్, పుచ్చకాయల సుధాకర్, దంతాల బాలరాజు, బత్తుల రాధాకృష్ణ, బి. నర్సింహా, యడ్లపల్లి శంకరయ్య, చెరుకుపల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టా రాగమయికి టికెట్ ఖరారుతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు



**కల్లూరు, నవంబర్ 07( మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మట్ట రాగమయి కి కాంగ్రెస్ అధిష్టానం కేటాయించడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ ఎదురుగా ఉన్న పాత సురేష్ హాస్పిటల్ ను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. పార్టీ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంపిణీ చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఎవరు ఉన్న వారి విజయం కోసం పనిచేయడమే మా లక్ష్యం అన్నారు. అహర్నిశలు కృషి చేసి మంచి ఫలితాన్ని ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు, కార్యకర్తలు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలిసి నడుద్దాం బి.ఆర్.ఎస్ ను ఓడిద్దాం

## – సి.పి.ఐ సమావేశానికి హాజరై మద్దతు కోరిన పొంగులేటి




**ఖమ్మం రూరల్, నవంబర్ 7(మనం న్యూస్):** కాంగ్రెస్, సి.పి.ఐ పార్టీలనిర్ణయం మేరకు కలిసి నడుద్దామని మాయల మరాఠీగా పేరొందిన కే.సి.ఆర్ను, బి.ఆర్.ఎస్ ను ఓడిద్దామని మాజీఎం.పి. పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు నిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలలో సి.పి.ఐ, కాంగ్రెస్పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని ఆయనకోరారు. సి.పి.ఐ పాలేరు నియోజకవర్గసమావేశం మంగళవారం ఖమ్మం పార్టీకార్యాలయంలో జరుగుతుండగా అక్కడకు చేరుకొని మద్దతు కోరారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని బి.ఆర్.ఎస్ ను తప్పక ఓడించాల్సిన పరిస్థితులలో కాంగ్రెస్పార్టీలో చేరి పాలేరునియోజకవర్గంలో పోటీ చేస్తున్నామన్నారు. సి.పి.ఐ, కాంగ్రెస్ ఉమ్మడిగాపోటీచేస్తున్న నేపద్యంలో ప్రతి నియోజకవర్గం, ప్రతి గ్రామంలోను ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకొని ఐక్యంగా ముందుకు పోవాలని పొంగులేటి కోరారు. కేసీఆర్ ధనబలంతో ముందుకొ స్తున్నాడని, దానిని ఎదరించి నిలబడాల్సిన అవసరంఉందన్నారు. కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి పోటీచేస్తున్న నేపధ్యంలో ఆయన గెలుపు కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కొత్తగూడెంతో తనకుప్రత్యేక అనుబంధం ఉన్నదని తొలుత తాను పోటీచేయాలని భావించానని, జిల్లా రాజకీయపరిస్థితుల నేపధ్యంలో పాలేరుకు వచ్చానని ఆయన తెలిపారు. అదృష్ట వశాత్తు ఉమ్మడి అభ్యర్థిగా కొత్తగూడెం నుంచి సాంబశివరావు పోటీచేయడం సంతోషకరమని ఐక్యతను చాటి మొత్తం జిల్లాలోని 10 స్థానాలలో గెలిచి సి.పి.ఐ, కాంగ్రెస్ సత్తాచాటాలని పొంగులేటి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్పార్టీ నాయకులు బాలసాని లక్ష్మినారాయణ, లేళ్ళవెంకటరెడ్డి, సి.పి.ఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, దండి సురేష్, మహ్మద్ మౌలానా, సిద్దినేని కర్ణకుమార్, అజ్మీర రామ్మూర్తి, కర్నాటి బానుప్రసాద్, మిడికంటి వెంకటరెడ్డి, పుచ్చకాయల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్ గెలుపునకు విస్తృత ప్రచారం



**కారేపల్లి రూరల్, నవంబర్ 7 (మనం న్యూస్):** వైరా నియోజకవర్గ టిఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్ లాల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని లక్ష్యంగా మండల టిఆర్ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా మంగళవారం కొమ్ముగూడెం, ముత్యాలగూడెం గ్రామాల్లో పర్యటించి, ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రిగా కావడం వైరా నియోజకవర్గంలో అభివృద్ధి పట్టాలంటే భారాసా అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజెడ్పీటీసీ వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సీనియర్ నాయకులు ఉన్నం వీరేందర్, బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, పప్పుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ లు కల్తీ భద్రమ్మ, బాణోత్ కుమార్, మాలోత్ కిషోర్, కో ఆప్షన్ సభ్యులు ఎండి హనీఫ్, సొసైటీ డైరెక్టర్ లు డేగల ఉపేందర్, మర్మకట్ల రోశయ్య, మండల యువజన నాయకులు భూక్య రాంకిషోర్ నాయక్, బాణోత్ కోటి, కల్తీ అరుణ్ కుమార్, నాయకులు కల్తీ శ్రీను, ఎట్టి రాంబాబు, సరస్వతి, కిరణ్, పగడయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో 250 కుటుంబాలు కాంగ్రెస్లో చేరిక



**కూసుమంచి, నవంబర్ 7(మనం న్యూస్):** కూసు మంచి మండలం బోడియా తండా సర్పంచ్, ఉప సర్పంచ్ సహా, ముగ్గురు వార్డు సభ్యులు కూడా..కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకుని కాంగ్రెస్లో జాయిన్ అయినారు, కూసుమంచి మండలం బోడియా తండా గ్రామపంచాయతీ నుంచి వివిధ పార్టీలకు చెందిన 250 కుటుంబాల వారు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి చేరారు. కాంగ్రెస్ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ భూక్య బిక్షపతి రాథోడ్ ఆధ్వర్యంలో పూరియా తండా, నామ తండా, బండమీది తండాల నుంచి మంగళవారం ఖమ్మంలోని పొంగులేటి క్యాప్ కార్యాలయానికి రాగా.. పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. పాలేరు నుంచి శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్లో చేరిన వారిలో బోడియా తండా సర్పంచ్ భూక్య రాణి వెంకన్న, ఉప సర్పంచ్ బాదావత్ సునీల్, వార్డు సభ్యులు హరియా, రమేష్, సేవియా, మాజీ ఎంపీటీసీ భూక్య రాంకోటి, బికోజి, బానోత్ రవిబాబు, మాల్సూర్, సురేష్, బాదావత్ రాజు, శాంకూ, మచ్చు నాయక్, రఘు తదితరులు ఉన్నారు. నాయకులు భూక్యా బాలాజీ, వెంకన్న పాల్గొన్నారు.

# వైరా కాంగ్రెస్ అభ్యర్థి గా మాలోత్ రాందాస్ నాయక్

## – హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



**వైరా, నవంబర్ 7(మనం న్యూస్ ):** కాంగ్రెస్ పార్టీ టికెట్ మాలోత్ రాందాస్ నాయక్ కి కేటాయించడం పట్ల అటు కాంగ్రెస్ శ్రేణులు, ఇటు నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ కలలు కన్నా రాజ్యం మరల వస్తుందని అని హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను నియోజకవర్గా ఎమ్మెల్యే గా గెలిపిస్తే వైరా అభివృద్ధికి పాటు పడతానని ఇందిరమ్మ రాజ్యానికి బాటలు వేస్తానని రాందాస్ నాయక్ ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తనకు ఎమ్మెల్యే టికెట్ కోసం సహకరించిన సీఎల్పి నాయకులు భట్టి విక్రమార్క రేవంత్ రెడ్డి కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రాబోయే మూడు రోజుల్లో తనపై దర్యాప్తు సంస్థల సోదాలకు అవకాశం

.. మాజీ ఎంపీ పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

**ఖమ్మం రూరల్, నవంబర్ 7(మనం న్యూస్):** రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని, రాబోయే మూడు రోజుల్లో తనపై తన కుటుంబ సభ్యులపై దర్యాప్తు సంస్థలు రైడ్ చేయబోతున్నాయని మాజీ ఎంపీ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కోకన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఏ రోజు తప్పు చేయలేదు. తప్పు చేయబోమని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా తనపై ఏ రైడ్స్ చేసుకున్నా తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు పెట్టాలని చూస్తే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు. మంగళవారం ఓ మీడియా సంస్థతో పొంగులేటి మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో అక్రమంగా కాజేసిన లక్ష కోట్ల ప్రజాధనాన్ని ఉపయోగించి ఈ ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని, అయితే గెలుపు సాధ్యం కాదని తెలిసే కేంద్రంలోని బీజేపీ సర్కార్తో కలిసి కాంగ్రెస్ నేతలపై ఐటీ రైడ్స్ చేయిస్తున్నారని మండిపడ్డారు. తనతో పాటు రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావును కేటీఆర్ టార్గెట్ చేయబోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్లోని ముఖ్యనాయకులను ఓడించేందుకు బీఆర్ఎస్ వందల కోట్లు ఖర్చు పెట్టేందుకు ఇప్పటికే వాటిని ఆయా నియోజకవర్గాలకు చేరవేశారని ఆరోపించారు. అహంకారంతో వ్యవహరిస్తున్నది నేనా లేక కల్వకుంట్ల కుటుంబమా అనేది తెలంగాణ ప్రజలకు తెలుసని పొంగులేటి అన్నారు. ప్రజాస్వామ్యం అనే ముసుగులో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎన్నో అరాచకాలు సృష్టిస్తోందని దదమ్మియ్యబట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బీఆర్ఎస్ అభ్యర్థులను అసెంబ్లీ గేటు తాకనివ్వనని తాను చేసిన ఛాలెంజ్ కు కట్టుబడి ఉన్నానన్నారు. తాను మళ్లీ చెబుతున్నానని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ పార్టీ, సీపీఐ కూటమి గెలుచుకోబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. 72 నుంచి 78 సీట్లతో డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతున్నదన్నారు. ఆరు గ్యారెంటీలకు తెలంగాణ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సీపీఎంతోనూ ఏఐసీసీ నేతలు చర్చలు జరుపుతున్నారని వారితో పొత్తు కుదరడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు.



మరో మూడు రోజుల్లో తనపై ఐటీ రెయిడ్స్..
పొంగులేటి సంచలన వ్యాఖ్యలు

# చింతకాని మండలంలో కమల్ రాజు ప్రచారం

..గ్రామాల్లో హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికిన మహిళలు

**మధిర/ చింతకాని,నవంబర్7( మనం న్యూస్):** కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని తద్వారా మధిర నియోజకవర్గాన్ని మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు.మంగళవారం నాడు ఉదయం చింతకాని మండలంలోని వందనం, కోదుమూరు, రాఘవపురం, లచ్చగూడెం, నేరడ, చింతకాని గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు తో కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు అందించే గెలుపు తో మీ ఇంటి వాడిగా అందరికీ అండగా నిలబడతానన్నారు. ఇక్కడ ప్రజల ఓట్లతో గెలిచి రాజకీయ లబ్ధి కోసం హైదరాబాదులో ఉండే ఎమ్మెల్యే కావాలో లేదా మీ మధ్యనే ఉంటూ మధిర లో అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కావాలో నిర్ణయించుకోవాలన్నారు. చింతకాని మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్ దళిత బంధు పథకం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. దళిత బంధు పథకం కింద ఆర్థిక భరోసా కల్పించి మీకు అందరికీ అండగా నిలిచిన కేసీఆర్ గారికి కారు గుర్తుపై ఓటు వేసి మద్దతుగా నిలవాలన్నారు. మళ్లీ తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ బీఆర్ఎస్ అని అందులో మధిర ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో భారతదేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బంధు లాంటి ఎన్నో విప్లవాత్మకమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అన్నారు.కోతలు లేకుండా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని ఏ సమయంలో రైతులకు ఉచిత విద్యుత్తు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మోసపు మాటలు చెప్పే కాంగ్రెస్ వాళ్ళ మాటలను నమ్మి ఓటేస్తే మరల కష్టాలను కొనితెచ్చుకున్న వాళ్ళమవుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పట్టణాలతో పాటుగా పరిశుభ్ర వాతావరణం ఉండాలని ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ను అందించి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు..





పకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు సహా సీసీ రోడ్ల నిర్మాణం ఇలా ఎన్నో మౌలిక సదుపాయాలను గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. అయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించేందుకు లింగాల కమల్ రాజు గ్రామానికి చేరుకోగానే పెద్ద ఎత్తున మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు.

# అత్యవసర సర్వీస్‌లో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్

జిల్లా ఎన్నికల అధికారి విపి గౌతమ్

**ఖమ్మం, నవంబర్ 7(మనం బ్యూరో):** అత్యవసర సర్వీస్లో ఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం నూతన కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల స్వీకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో 13 రకాల అత్యవసర సేవల రంగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది, అత్యవసర సర్వీస్లకు చెందిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకోనేందుకు వీలుగా ఫారం-12(ఈ)లు అందించారని వివరించారు. ఇందులో వైద్య, అగ్నిమాపక, విద్యుత్, పోలీస్, తదితర శాఖలు ఉన్నట్లు ఆయన అన్నారు. పోలింగ్ కవరేజి విధులు చేపట్టే పాత్రికేయులకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించిందన్నారు. పాత్రికేయులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇవిఎం కదలికలకు ఉపయోగించే బస్సుల డ్రైవర్, కండక్టర్ లకు, హమాలీలకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. బి. మాలతి, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 9న మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని



**మధిర, నవంబర్7(మనం న్యూస్);** మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఈనెల తొమ్మిదో తారీఖున 11 గంటల 45 నిమిషాలకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ వేసున్నట్లు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క యువత సూర్య విక్రమాదిత్య మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిరియాల వెంకటరమణ గుప్త తెలిపారు. భట్టి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 9న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నామినేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని. ఉదయం తొమ్మిది గంటలకి కార్యకర్తలందరూ క్యాంప్ కార్యాలయానికి రావాలని సూచించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయడం జరుగుతుంది అన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పివిఆర్ కళ్యాణమండపం ఎదురుగా ఇందిరాగాంధీ సభా ప్రాంగణం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించిన కేసీఆర్

### బిఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్



**వైరా, నవంబర్ 7 (మనం న్యూస్ ):** ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కుతుందని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గంలోని గండుగలపాడు, లక్ష్మీపురం, ముసలమడుగు తదితర గ్రామాల్లో మంగళవారం వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గండగలపాడు, ఆంజనేయస్వామి దేవాలయంలో, లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.చర్చిలో ప్రార్థన జరిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ను మూడోసారిగా ముఖ్యమంత్రిగా చూడాలన్నది ప్రజల అభిప్రాయమని గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన అన్నారు.అనంతరం ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మనమందరము మూడోసారిగా ముఖ్యమంత్రిగా చూడాలని, కారు గుర్తుపై ఓటు వేసి మదన్ లాల్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి, అపర భగీరథుడు అని అన్నారు. ప్రచార కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం మదన్ లాల్ కృషి చేస్తున్నారని అన్నారు. గ్రామ గ్రామాన మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిపి పావని, వార్డ్ కౌన్సిలర్, వనమా విశ్వేశ్వర రావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి మోహన్ రావు, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధిని కొనసాగించండి

### ... పాలేరు బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి ... నేలకొండపల్లిలో విస్తృత ఎన్నికల పర్యటన

**నేలకొండపల్లి, నవంబర్ 7(మనం న్యూస్):** కారు గుర్తుకు ఓటేసి ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పాలేరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని అనాసాగరం, సదాశివపురం, రామచంద్రపురం, సూర్దేపల్లి, పైనంపల్లి, భైరవునిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు డబ్బు వాయిద్యాలు, కోలాట నృత్యాలు, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాలలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ జగ్జీవన్ రాయ్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల సభలలో ఆయన మాట్లాడుతూ గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఊహించని అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో కొనసాగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమవతుందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలిచి అందరికీ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. మరింత అభివృద్ధి కొనసాగాలంటే





మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేయాలన్నారు. సదాశివపురం గ్రామంలో జరిగిన సభలో మాట్లాడుతూ బిఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రాగానే దళిత సోదరులందరికీ దళిత బంధు ఇచ్చే బాధ్యత నాదేనన్నారు. ఇప్పటికే గ్రామంలో మీరు ఏ పని అడిగినా కాదనకుండా చేశానన్నారు. తొలుత నేలకొండపల్లి మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన 21 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి ఎన్నబోయిన శ్రీను, జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంతకుమారి, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలప్రసాద్, రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ శాఖమూరి సతీష్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు గండు సతీష్, సర్పంచులు రాయపూడి నవీన్, పాపినేని కరుణశ్రీ, యాతాకుల లక్ష్మి, తోళ్ళ వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల సమన్వయకర్త యాతాకుల భాస్కర్, నంబూరు సత్యనారాయణ, వజ్జా శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, పాపినేని వెంకటనారాయణ, అనగాని నరసింహారావు, మరికంటి రేణుబాబు, కోటి సైదారెడ్డి, కవి గాయకుడు చిలకబత్తిని వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# నీకు ఓటు వేసినోడికే ఓటు ఉండాలా..

**.. నీకు వేస్తే మంచి ఓటు.. లేదంటే దొంగ ఓటా...**
**.. మతి భ్రమించి మాట్లాడుతున్న తుమ్మల**
**.. ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ..**

**ఖమ్మం, నవంబర్ 7(మనం న్యూస్):** నీకు ఓటు వేసినోడికే ఖమ్మంలో ఓటు ఉండాలా... వేరే వాడికి ఓటు ఉండొద్దా అని తుమ్మల నుద్దేశించి ఖమ్మం బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరం 12, 13వ డివిజన్ శ్రీనగర్ కాలనీ నందు రాయల శేషగిరిరావు, జక్కంపూడి వీరభద్రం, నలజాల రవి అధ్వర్యంలో ఎర్పాటు చసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడారు .నీకు ఓటు వేస్తే అది మంచి ఓటు.. వెయ్యకుంటే అది దొంగ ఓటా అంటూ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల పై పువ్వాడ ఫైర్ అయ్యారు. భారత రాజ్యాంగ ప్రకారం 18సంవత్సరాలు నిండిన ఎవరైనా ఓటు హక్కు ను తమకు అనుకూలమైన చోట వినియోగించుకునే అవకాశం ప్రతి పౌరుడికి ఉందన్నారు. మాకు మమత మెడికల్ కళాశాల ఉన్నందున కొత్తగా చేరిన విద్యార్థులు 18సంవత్సరాలు నిండిన వారు తొలి సారి ఓటు వచ్చిన వారు ఇక్కడ హాస్టల్ లో ఐదేళ్లు ఉంటారు కాబట్టి వారి ఇష్ట ప్రకారం వారు ఇక్కడ ఓటు ను నమోదు చేసుకున్నారన్నారు. అది వారి వ్యక్తిగత ఇష్టం.. కావాలి అనుకుంటే ఇక్కడే నమోదు చేసుకుంటారు.. వొద్దు అనుకుంటే నమోదు చేసుకోరు అని స్పష్టం చేశారు. దీన్ని సాకు గా చూపి మమత ఆసుపత్రి లో 3వేల ఓట్లు ఉన్నాయని అవివేకం, సిగ్గులేకుండా మాట్లాడటం సరైంది కాదన్నారు. నీకు ఓటు వేస్తే మంచి ఓటు లేదంటే అది దొంగ ఓటు అవుతుందా అని ప్రశ్నించారు .కేవలం కక్ష పూరితంగానే మమతలో విద్యార్థులు నమోదు చేసుకున్న ఓట్లను కొందరు వ్యక్తులను పోగేసి ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశారని అన్నారు. ఖమ్మం లో గెలవడం కోసం వ్యక్తిగత దూషణలకు దిగి అదం పాతాళానికి దిగజారిపోతున్నావు.. నాలాంటి యువకుడు, ఉత్సాహ వంతుడు, పువ్వాడ నాగేశ్వరరావు కుమారుడు అజయ్ ని ఒడించడానికి అబద్ధాలు ప్రచారం చేస్తున్నావని వ్యాఖ్యానించారు. ఓటమి నీ కళ్ళ ఎదుట కనిపించే సరికి ప్రస్తేషన్ ఫ్రస్టేషన్ ను తట్టుకోలేక నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నావు అని ధ్వజమెత్తారు. నీకు 40ఏళ్లు అనుభవం ఉందని చెప్పుకుంటున్న నువ్వు దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన పని అని విమర్శించారు. నీ అనుభవంతో ప్రజలను ఒప్పించుకో.. మెప్పించుకో ఓట్లు వేయించుకో.. గెలవలేము అని తెలిసి ఇలా వ్యక్తిగత ఆరోపణలు చేసి నీ స్థాయిని నువ్వే దిగజార్చుకుంటున్నావు..బట్ట కాల్చి మొహం మీద వేస్తా.. బురద జల్లుత కడుక్కో అంటే సరిపోదు వీటన్నిటికీ నువ్వు సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు.. నువ్వు చేసే పిచ్చి ప్రేలాపనలు, పిచ్చి పుస్తకాలపై న్యాయపోరాటం చేస్తా.. నువ్వు చేసిన అసత్య ఆరోపణలన్నీ జవాబు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నా మీద నిందలు, ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మి నీకు ఓట్లు వేస్తారని భ్రమ పడుతున్నావు... ఇవన్నీ ప్రజలు నమ్మరు.. ప్రజలకు అన్ని తెలుసు.. నేను ఇక్కడి బిడ్డను ఇక్కడే ఉన్న.. ప్రజలతో ఉన్న.. అజయ్ అంటే ఎంతో వాళ్లకు తెలుసు.. నన్ను కడుపులో పెట్టుకుని సాదుకుంటారు అని అన్నారు. నువ్వు చెప్పే మాటలు, ఆరోపణలు వారు నమ్మకపోగా నిన్ను చిత్తు చిత్తు గా ఓడించడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ లు కొత్తపల్లి నీరజ, చిరుమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వరరావు, మారగాని సుదర్శన్, రామారావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



## గ్రామీణ తపాలా సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి




**ఎర్రుపాలెం, నవంబర్ 7 (మనం న్యూస్):** మధిర డివిజన్ ఐపిఓ బాజీ ఎర్రుపాలెం మండల పరిధిలో బనిగళ్ళపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామీణ తపాలా సేవలపై అవగాహన కార్యక్రమం నందు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుల్లో జరుగు లావాదేవీలు ,డిపాజిట్, సేవలు, ఇన్సూరెన్స్ సేవలు ఎన్ఆర్ఈజీఎస్ పేమెంట్స్, పీఎం సీఎం సహాయక రైతుబంధు పేమెంట్స్, ఆర్ డి ఆర్, పి ఎల్ ఐ పి ఎల్ ఐ సుకన్య వంటి పథకాల ఉపయోగాలను గ్రామీణ తపాలా సేవలు ద్వారా ప్రజలు వినియోగించుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఐపిఓగారైన బాజీ ,ఉదయ నవీన్ , గోపాలకృష్ణ , మణికంఠ మరియు గ్రామీణ బిపిఎంలు జిడిఎస్ సోదరులు , బనిగళ్ళపాడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థి పాతకొటి అరుణ నామినేషన్ దాఖలు



**సత్తుపల్లి నవంబర్ 06(మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గానికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేసిన పాలేరు దివంగత మాజీ ఎమ్మెల్యే శాంతయ్య కుమార్తె పాత కొటి అరుణ నామినేషన్ దాఖలు చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తండ్రి ఆశయాల అనుకూలంగా పనిచేసే నిస్వార్థ రాజకీయ నాయకురాలు ప్రజా సేవ కోసం నిరంతరం పనిచేసే వ్యక్తినైనా నన్ను సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు తప్పకుండా ఆశీర్వదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే సండ్ర



**వేంసూరు నవంబర్ 06(మనం న్యూస్):** ఈనెల 30న జరుగునున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వేంసూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా రోడ్డు పక్కన చిరు వ్యాపారులను టైలరింగ్ మహిళలను అక్కా చెల్లి అని పలకరిస్తూ రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుపై తమ ఓ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని ఓటర్ మహాశివులకు విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నిత్యం ప్రజల కోసం పనిచేసే నాయకులను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ఓటర్లకు విజ్ఞప్తి చేశారు తప్పకుండా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయంసాధిస్తుందని భీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు బీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు హాజరయ్యారు.

# డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర...





**తల్లాడ, నవంబర్ 07(మనం న్యూస్):** మండలంలోని మంగళవారం ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గత పదిహేను సంవత్సరాల నుండి మీ ఆదరి అభిమానాలు ప్రేమ చూపించి మూడుసార్లు సత్తుపల్లిలో నా మీద నమ్మకం ఉంచి నన్ను గెలిపించారని అదే నమ్మకాన్ని తగినట్టుగానే సత్తుపల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి 1000 కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి బలం,బలగం మళ్లీ నన్ను నాలుగవసారి అదే అభిమానంతో గెలిపిస్తారని ఆశిస్తున్నా. కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాలు పాలించిన చెయ్యని అభివృద్ధి బీఆర్ఎస్ పది సంవత్సరంలోనే చేసి ఇక్కడ మీ ఎదురుగా పెట్టిందని ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి సత్తుపల్లి అభ్యర్థిగా నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి. భద్రరాజు, బి. ఆర్. యస్ మండల అధ్యక్షులు రెడ్డం. వీరమోహన్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర. వెంకట లాల్,బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కోడూరు. వీరక్రిష్ణ, జోనల్ చైర్మన్స్ దిరిసాల. దాసురావు,కేతినేని. చలపతి రావు, బద్ధం. కోటి రెడ్డి, నాయుడు. శ్రీనివాసరావు, సోసైటీ డైరెక్టర్స్ కంపాటి. జామలయ్య,దగ్గుల. రాజశేఖర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్, ఉపసర్పంచ్ గుండ్ల. వెంకటి, రైతు స. సమితి పట్టణ అధ్యక్షులు గుండ్ల.నాగయ్య, ఎంపీటీసీలు ఆధురి. వెంకటేశ్వర్లు,కోపేల. కనకయ్య,సర్పంచ్ శీలం. కోట రెడ్డి,జొన్నలగడ్డ. కిరణ్ బాబు,మండల బి. ఆర్. యస్ నాయకులు అయిలూరి. శివారెడ్డి,వరపర్ల.ఉదయ్,పోతురాజు.వెంకటయ్య,ఎక్కిరాల. సుదర్శన్,బి. ఆర్. యస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు ధూపాటి. నరేష్ రాజు, మండల యూత్ అధ్యక్షులు శీలం. శ్రీనివాస రెడ్డి, మండల ప్రచార కమిటీ చేర్మెన్ పమ్మి. క్రిష్ణ రావు, పట్టణ ఉపాధ్యక్షుడు సంఘసాని. శ్రీను, పట్టణ యూత్ బి. ఆర్. యస్ నాయకులు గుడిబండ్ల. మహేష్, గంజాయి. శివ, తదితరులు పాల్గొన్నరు.

# అభిమానుల నిర్ణయం మేరకు పోటీ..

## టీడీపీ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు మందపల్లి రజినీ



**పాలేరు, నవంబర్ 7(మనం న్యూస్):**తెలుగుదేశం పార్టీని నమ్ముకొని ఇన్నాళ్లు పార్టీ కోసం కట్టుబడి ఉన్నా .. పార్టీ ఇంత వరకు జిల్లాలో పోటీ చేస్తే అభ్యర్థుల ఎంపిక కోసం ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదు.. అయిన పార్టీ కోసం ..నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం స్వతంత్ర అభ్యర్థిగా పాలేరు నుండి పోటీకి దిగనున్నట్లు మందపల్లి రజినీ తెలిపారు .. మంగళవారం కూసుమంచి మండల కేంద్రంలో ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.. తెలుగుదేశం పార్టీ కోసం 30 ఏళ్లుగా మా కుటుంబం మొత్తం సేవా చేసింది. పాలేరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసే క్రమంలో ఎంతో కృషి చేశాము..కానీ తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బీ ఆర్ ఎస్ పార్టీకి అమ్మడు పోయాడు ..కనీసం సమాచారం ఇవ్వ కుండానే పార్టీ మారాడు.. దీంతో తెలుగు దేశం కార్యకర్తలు అయోమయంలో పడ్డారు.. కార్యకర్తల అభీష్టం మేరకు పాలేరు నుండి పోటీకి దిగనున్నట్లు రజినీ తెలిపారు.. డ్వాక్రా గ్రూపులో ,మండల సమాఖ్యలో సభ్యురాలుగా ఉన్నాను.. వారి మద్దతు కూడా నాకే ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలో గోల్లగోపుల లింగయ్య , వెంకటేశ్వర్లు , షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రెస్ మీట్ లో రజిని అభిమానులు , మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు, రజనీని గెలిపిస్తామని నినాదాలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలే ప్రజలకు శ్రీరామరక్ష

## మధిర అభివృద్ధి భట్టి విక్రమార్క తోనే సాధ్యం : మల్లు నందిని



**మధిర,నవంబర్7(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష లాంటివని సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు మంగళవారం మధిర పట్టణంలోని 18వ వార్డులో ఆమె స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు మహిళ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసిన ఆమె అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం జరుగుతుందని అన్నారు మధిర పట్టణాన్ని మధిర నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే బట్టి విక్రమార్క దేనని కాంగ్రెస్ పార్టీ హాయంలోనే సుమారు 1800 కోట్లతో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ప్రజలకు వివరించారు. మహిళల అభ్యున్నతికి వారి సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భట్టి విక్రమార్క గెలిపించాలని ఆమె కోరారు. ప్రచారంలో పాల్గొన్న ఆమెకు పెద్ద ఎత్తున వార్డు ప్రజలు సాదర ఆహ్వానం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయం అన్నదానం



**మధిర, నవంబర్7(మనం న్యూస్):** ఆత్కూరు గ్రామములో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నందు ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం భక్తుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన దాతలు నాళ్ళ అంజమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు నాళ్ళ శ్రీనివాసరావు మన తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ (వాణి ట్రేడర్స్) వారి ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత నిర్వాహకుడు నాళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చే విధంగా ప్రతి మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద దాతల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమంలో పాల్గొనాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఆడంబరాలకు మితిమీరి ఖర్చులు చేయకుండా పేదల ఆకలి తీర్చే విధంగా అన్నదానాలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# పాలడుగు భాస్కర్ ను ఎమ్మెల్యేగాగెలిపించాలి

## ఐటియు అఖిల భారత కోశాధికారి మందడపు సాయిబాబా




**మధిర, నవంబర్7(మనం న్యూస్)** :సిపిఐ(యం)పార్టీ రాష్ట్రంలో స్వతంత్రంగా ఎన్నికల బరిలో ఉంటుందని రాష్ట్ర కమిటీ నిర్ణయించడంతో పలు సిపిఐ (యం)పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడంతో మంగళవారం మధిర బోడిపూడి భవన్ నందు జనరల్ బాడీ సమావేశాన్ని పట్టణ కార్యదర్శి మండవ ఫణీంద్ర కుమారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు అఖిల భారత కోశాధికారి మందడపు సాయిబాబా హాజరై ప్రసంగిస్తూ మునుగోటి ఎలక్షన్ లో సిపిఐ (యం) పార్టీ మద్దతుతో అత్యధిక మెజారిటీ గెలిచిన బీ ఆర్ఎస్ పార్టీ తమను చెరువు దాటి తెప్పను వదిలేసిన మాదిరిగా మోసం చేసిందని, రానున్న ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ పొత్తుపై ఈన్ని రోజులు రేపు మాపు అంటూ జాప్యం చేసి తీరా పొత్తు లేదనడంతో సిపిఐ (యం)పార్టీ బలమేంటో చూపాలని పలుచోట్ల ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించిందని. మన అభ్యర్థి పాలడుగు భాస్కర్ ను అధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించి మన సత్తా బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలకు చూపాలని ఈనెల 10వ తారీకు నామినేషన్ ను పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు శీలం నరసింహారావు, కార్యదర్శి మండల కార్యదర్శి మందా సైదులు, మండవ పనింద్రకుమారి, సిఐటి నాయకులు పడకండి మురళి,మధు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, రామ నరసయ్య, తేలబ్రోలు రాధాకృష్ణ, విల్సన్, వాసిరెడ్డి సుందరయ్య,ఆంజనేయులు,నరసింహారావు, మీరా ఖాన్ , సాంబశివరావు, ఫాతిమా, విజయ్, రామ కిషోర్,మరియు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ మండల పరిధిలో ఫ్లాగ్ మార్చ్



**ఎర్రుపాలెం, నవంబర్7(మనం న్యూస్):**ఎర్రుపాలెం మండలంలోని అయ్యవారిగూడెం, భీమవరం, భీమవరం హరిజన వాడ గ్రామాల్లో సీసీఎస్ ఏసీపీ రవి, మధిర సీఐ వసంత్ కుమార్, మధిర టౌన్ ఎస్ఐ రాజేష్, రూరల్ ఎస్ఐ రఫీ, ఎర్రుపాలెం ఎస్ఐ సురేష్, సీఆర్పీఎఫ్ ఫోర్స్తో కలిసి సాధారణ ఎన్నికల దృష్ట్యా ఆయా గ్రామాల్లో ఓటరులో విశ్వాసం నింపేందుకు ఫ్లాగ్మార్చ్ నిర్వహించారు.

# 11 న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

## ..ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ వంగూరి ఆనందరావు మాదిగ



**నేలకొండపల్లి, నవంబర్ 7(మనం న్యూస్):** ఈ నెల 11వ తేదీన హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో జరుగు మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ పిలుపునిచ్చారు. మహాసభ జయప్రదం కోరుతూ మంగళవారం మండలంలోని చెన్నారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభకు ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ వంగూరి ఆనందరావు మాదిగ పైడితల యాదయ్య మాదిగలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ చరిత్రలోనే విశ్వరూప మహాసభ ఒక కీలక ఘట్టంగా నిలవబోతుందన్నారు. మాదిగలు నిర్వహించే ఈ మహాసభకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు చేదోడు వాదోడుగా నిలబడాలని కోరారు. సమాజంలోని అన్ని వర్గాల కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అనేక సమస్యలపై పోరాడి విజయాలను సాధించారన్నారు. అందులో భాగంగా వృద్ధుల వితంతువుల పెన్షన్ సాధన, చిన్నపిల్లల గుండె ఆపరేషన్, ఆరోగ్యశ్రీ కార్డు, బియ్యం కోట పెంపు వంటివి పోరాట ఫలితంగా సాధించామనా న్రు. సమాజంలోని ఎవరికి ఏ ఆపద వచ్చినా పూర్తి బాధ్యత వహించి అండదండగా ఎంఆర్పిఎస్ ఉద్యమం నిలబడిందన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను సమర్థిస్తూ హైదరాబాదులో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తోడుగా నిలవాలన్నారు. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ రానున్న ఈ సభను విజయవంతం చేస్తూ బిజెపి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ గ్రామ సభలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల ఈదయ్య మాదిగ, తోళ్ళ వెంకన్న మాదిగ, పొట్టపింజర బాలస్వామి మాదిగ, వడ్లమూడి వెంకటేశ్వరరావు మాదిగ, గ్రామ నాయకులు డ్రైవర్ వీరస్వామి మాదిగ, పులిపాటి వెంకన్న మాదిగ, కొండమీది వెంకన్న మాదిగ, నెమలి మల్లయ్య మాదిగ, శ్రీను మాదిగ, నరసన్న మాదిగ, ఎల్లమ్మ అరుణ, రమణ, సౌభాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ చేతుల్లోకి కాంగ్రెస్

...నమ్మిన కార్యకర్తలకు నమ్మకద్రోహం
...50 ఏళ్లగా వ్యవసాయం, వ్యాపారం చేయలేదు
... పార్టీనే నమ్ముకున్నః మాజీమంత్రి సంభాని



**కల్లూరు నవంబర్7(మనం న్యూస్):** 50 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఎన్నడు వ్యవసాయం గానీ, వ్యాపారంగాని చేయలేదు. కేవలం కాంగ్రెస్ పార్టీని మాత్రమే నమ్ముకుని పనిచేస్తే అధిష్టానం నా సీనియారిటీ ,సిన్సియార్టీకి విలువ ఇవ్వకుండా అవమానపరిచిందని మాజీ మంత్రి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆవేదన చెందారు. నీతి నిజాయితీలతో పార్టీలో పనిచేసి, పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో అవమానాలు భరించానని ,ఏ పదవి లేకపోయినా సత్తుపల్లి నియోజకవర్గంలో 15 సంవత్సరాల నుండి పార్టీ కోసం పని చేస్తున్నానని అన్నారు. నియోజకవర్గంలో మండల, గ్రామ, బూత్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళా, యూత్, కిసాన్ సెల్ కమిటీలతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి, నియోజకవర్గంలో 45 వేల డిజిటల్ సభ్యత్వాలు చేసి పార్టీని బలోపేతం చేయటంలో ముందున్నానని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ టికెట్ల విషయంలో వేరే పార్టీ నుంచి వచ్చిన వలస పక్షులకు టిక్కెట్లు ఇచ్చి పార్టీ సిద్ధాంతాలను తుంగలో తొక్కిన వ్యవహార శైలి బాధాకరమని అన్నారు. నా రాజకీయ భవిష్యత్ ను ప్రశ్నార్థకంగా మార్చిందని,నమ్మించి గొంతు కోసిందని అన్నారు. టిక్కెట్ కేటాయింపులో అధిష్టాన నిర్ణయం తెలిపేంతవరకు పార్టీకి వ్యతిరేకంగా కాదు కానీ పార్టీ కార్యకలాపాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేది లేదని అన్నారు. గతంలో నమ్ముకున్న కార్యకర్తలకు పనితీరును బట్టి పదవులు ఇచ్చే వారిని, ప్రస్తుతం కాంగ్రెస్ వ్యవస్థ కార్పొరేట్ చేతుల్లోకి పోయిందని రాజకీయ వ్యవస్థ మొత్తం భ్రష్టు పట్టిందని ఆవేదన చెందారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు నిరాకరించి, ఎగతాళి చేసిన వారికే టిక్కెట్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. పార్టీ టికెట్ల కేటాయింపులో పార్టీలో ఎంత కాలం పని చేశారు ,సభ్యత్వాలు ఎన్ని చేయించారనేది ప్రధాన ప్రశ్న. నియమ నిబంధనలను మరచి ఇష్టం వచ్చినట్లు టిక్కెట్లు కేటాయించడం కాంగ్రెస్ పార్టీ ఉనికే ప్రమాదం అని అన్నారు . ఇటువంటి నీచ రాజకీయాలను నా 50 ఏళ్ల రాజకీయ అనుభవంలో ఎన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ పదవులకు మూకుమ్మడిగా రాజీనామాలు చేసిన నాయకులుసత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ మాజీ మంత్రి సంభాని చంద్రశేఖరకు ఇవ్వకుండా అవమాన పరిచినందుకు నిరసిస్తూ పీసీసీ సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండూరు కిరణ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, పెద్దబోయిన దుర్గా ప్రసాద్, చెలికాని రాజబాబు, కాసర చంద్రశేఖర్ రెడ్డి, శివా వేణు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్రపాటి సాల్మన్ రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొదమ సింహం వంశీ, కిరణ్, వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్లు కాలం కృష్ణ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కుమారి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, బూత్ కమిటీ నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, ఎన్రోలర్స్, పార్టీ అనుబంధ సంఘాలు తదితరులు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. సంబాని ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయాన్ని కట్టుబడి ఉంటామని సంభానికి న్యాయం జరిగేంత వరకు ఆయన వెంట మేమంతా ఉంటామని అన్నారు.

# వైరా మున్సిపాలిటీ పరిధిలో పలువురు బీఆర్ యస్ లో చేరిక

వైరా, నవంబర్ 7(మనం న్యూస్): వైరా మున్సిపాలిటీ పరిధిలో 9,10 వార్డు లకు చెందిన వారు బొడ్డు క్రిష్ణా,షేక్ పెద్ద పుల్లయ్య,నుకావారపు శ్రీనివాస్ రావు లు మంగళవారం వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్,ఎమ్మెల్యే రాములు నాయక్ సమక్షంలో బీఆర్ యస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్,ఎమ్మెల్యే రాములు నాయక్ వారికి పార్టీ కాండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమం అభివృద్ధి చూసి పార్టీ లోకి వచ్చిన వారికి అండగా ఉంటాం అన్నారు.ఈ కార్యక్రమంలో



పలువురు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఈవిఎం గోదాముల పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్



**ఖమ్మం, నవంబర్ 7(మనం బ్యూరో):** ఇవిఎం గోదాము మిగులు పనులను వేగవంతం చేసి వారంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో రూ. 2.78 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇవిఎం గౌడౌన్ నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన ఇవిఎం గౌడౌన్ గ్రౌండ్, మొదటి అంతస్తుల్లో ఆర్సిసి ఫ్రేమ్ వర్క్, బ్రిక్, ప్లాస్టింగ్ పనులు, గ్రౌండ్ ఫ్లోర్లో ఫ్లోరింగ్ పనులు, వాటర్, సానిటరీ, ఆఫీస్ రూమ్, టాయిలెట్స్లో డోర్స్ ఫిటింగ్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. గ్రౌండ్, ఫస్ట్ఫ్లోర్లో విద్యుత్, ఫ్లోరింగ్, కలరింగ్, స్టేయిర్కేస్ రైలింగ్, జి.ఐ రూఫింగ్ పనులు చేయాల్సి ఉందన్నారు. మొదటి అంతస్తులో పనులను పరిశీలించి, అన్ని కిటికీలు, వెంటిలేటర్లకు ఉంచిన ప్రదేశాలు మూసివేయాలన్నారు. భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. గోడౌన్ ముందు, వాహనాల కదలికల మేరకు స్థలం ఉంచి, ప్రహరి గోడ ఏర్పాటుకు, అప్రోచ్ రోడ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, సిపిఓ ఏ. శ్రీనివాస్, రోడ్లు, భవనాల శాఖ ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, ఏఇఇ విశ్వనాథ్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు ఉన్నారు.

# 9న తమ్మినేని నామినేషన్ జయప్రదం చేయండి

## సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి పిలుపు



**నేలకొండపల్లి, నవంబర్ 7(మనం న్యూస్):** ఈ నెల 9న పాలేరు అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని వీరభద్రం నామినేషన్ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి పిలుపునిచ్చారు. తమ్మినేని నామినేషన్ జయప్రదం కోరుతూ మంగళవారం మండలం లోని మోటాపురం, చెన్నారం, రాజేశ్వరపురం, చెరువుమాదారం, నేలకొండపల్లి, కోరట్లగూడెం తదితర గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ఉద్యమిస్తున్న సిపిఎం అభ్యర్థులను రానున్న ఎన్నికల్లో గెలిపించడం ద్వారా చట్టసభలలో ప్రజావాణి వినిపించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. పాలేరుతో పాటు జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యలపై సమగ్రమైన అవగాహన కలిగిన తమ్మినేని వీరభద్రంకు ఓటు వేస్తే ప్రజా గొంతుకల చట్టసభలలో వినిపించి అభివృద్ధికి బాటలు వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మోటాపురం శాఖ కార్యదర్శి ఇంటూరి అశోక్, మండల కమిటీ సభ్యుడు గుగులోత్ వీరూ, శ్యామలేటి పద్మ, మందుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

# శ్రీచైతన్యలో కంటి వైద్య శిబిరం



**ఖమ్మం, నవంబర్ 7(మనం న్యూస్):** ఖమ్మం పట్టణంలోని శ్రీ చైతన్య మామిళ్లగూడెం నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా బీ హెల్దీ బీ హ్యాపీ శీర్షికతో కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారు వైద్య శిబిరం నిర్వహించి పిల్లలకు అలాగే తల్లిదండ్రులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, శ్రీకాంత్ క్యాంప్ కౌన్సిలర్ పిల్లలకు మరియు తల్లిదండ్రులకు అలాగే చుట్టుపక్కల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీ విద్య, కోఆర్డినేటర్ కృష్ణారావు ,డీజీఎం చేతన్ ,ఆర్ఐ జయప్రకాష్ ,ప్రిన్సిపాల్ నీరజ ,డీన్ రామ్, పీఈటి కృష్ణ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డా

.. పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశా...
.. పొత్తుల పేరుతో నయవంచన
.. కొత్తగూడెంలో సీపీఐ కి డిపాజిట్ దక్కదు
.. అమీతుమీకి సిద్ధం
.. విలేకర్ల సమావేశంలో యడవల్లి కృష్ణ



**పాల్వంచ, నవంబర్ 7(మనం న్యూస్):** కాంగ్రెస్ పురోభివృద్ధికి ఐదేండ్ల పాటు కృషి చేశా...నియోజకవర్గ కార్యకర్త ల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నా... పొత్తుల పేరుతో తనను కాదని కొత్తగూడెంలో గెలిచే సీటును సీపీఐకి కేటాయించడం తనను బాధించిందని టీపీసీసీ కార్యదర్శి యడవల్లి కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం పాల్వంచ తన స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యడవల్లి మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఓటు బ్యాంకుకు కొదవలేదని.. గెలిచే సీటును పొత్తుల పేరుతో సీపీఐకి కేటాయించేలా అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాన్ని పునరాలోచించాలని కోరారు. తనను నమ్మిన కార్యకర్తల అభీష్టం మేరకు కొత్తగూడెంలో రెబల్ అభ్యర్థిగా బరిలో దిగుతానని స్పష్టంచేసారు.నియోజక వర్గంలో సీపీఐ ఓటు బ్యాంకు ఎంతో ఆ పార్టీ కార్యకర్తలే చెపుతారని.. పొత్తుపేరుతో బరిలో నిలిచే కూనంనేనికి డిపాజిట్ దక్కదని జోస్యం చెప్పారు. ఒకానొక దశలో యడవల్లి భావోద్యానికి గురై అధిష్ఠానంపై నిప్పులు చెరిగారు. రాష్టంలో పలుచోట్ల సీట్ల కేటాయింపుల్లో పునరాలోచించి నిర్ణయం తీసుకున్న అధిష్ఠాన పెద్దలు.. సునాయాసంగా గెలిచే సీటును సీపీఐకి అప్పగించి కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసేలా కాంగ్రెస్ పెద్దలు వ్యవహరించిన తీరు విస్మయం కలిగించిందన్నారు. తనను నమ్మిన కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొంటూ..వారి ప్రొద్బలంతో బుధవారం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు వీరయ్య చౌదరి, రంగారావు, రమేష్, వెంకన్న, వెంకటేశ్వర్లు, చారి,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ వీడివోస్ కాలనీ విద్యార్థుల జాతీయ స్థాయి కరాటే ప్రతిభ



**ఖమ్మం, నవంబర్ 7(మనం న్యూస్):** 27వ జాతీయ స్థాయి కరాటే చాంపియన్‌షిప్ 2023 ఖమ్మంలోని వర్తకసంఘం భవన్‌లో జరిగిన సుమన్ షోటోఖాన్ దు అకాడమీ కరాటే పోటీలలో ఖమ్మం నగరంలోని స్థానిక వి.డి.వోస్ కాలనీలో గల రెజొనెన్స్ విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ ప్రతిభ సాధించి తమ సత్తా చాటారు. వివిధ విభాగాలలో జరిగిన పోటీలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. స్పారింగ్ విభాగంలో టి. వసీకర్ , డి. హరినాథ్‌లు, కటా విభాగంలో డి. హరినాథ్, యన్. ఉదయ్ కుమార్, కె. వివేక్ రమేష్, పి. అరవింద్ కుమార్, జి. రుచిత్, డి. యశస్వి, య్‌స్ అయేషా, వై. సాయి ఫర్నిక, హరిణి, యన్. హేమశ్విని, కె సహస్ర, వి. నిహారిక, టి. పూజిత, మన్విత, బి. పావని, కె చిన్మయి, యన్ హారిక, టి. వసీకర్‌లు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులు సాధించారు. మొత్తం 26 మంది విద్యార్థులు ఈవెంట్స్‌లో పాల్గొని ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి సాధించి ప్రశంసాపత్రం సాధించారు. ఈ పోటీలలో అనేక మంది విద్యార్థులు పాల్గొనగా తమ విద్యార్థులు ఖమ్మం జిల్లా తరపున పాల్గొని ఈ కరాటే పోటీలలో విజయాన్ని కైవసం చేసుకున్నందుకు తమకెంతో గర్వంగా ఉందని విద్యార్థుల ఆల్‌రౌండ్ డెవలప్‌మెంట్ కోసం పాఠ్యాంశాలకు ప్రాధాన్యతనిస్తూనే సహపాఠ్య, పాఠ్యేతర అంశాలకు సైతం ప్రత్యేక శ్రద్ధతో అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. అందువల్లే తమ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని పాఠశాల డైరెక్టర్స్ నీలిమ, ఆర్.వి నాగేంద్రకుమార్, కె. శ్రీధర్‌రావ్, తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపల్ టి. గోపాలక్రిష్ణ, అధ్యాపకులు, కరాటే కోచ్ జి. ఉపేందర్, అధ్యాపకేతర బృందం పోటీలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

# డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం..!

–ప్రజల ఆశీస్సులు, దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం రాబోతుంది
– పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
– వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు

**ఖమ్మం, నవంబర్ 7(మనం బ్యూరో):** డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని... ప్రజల ఆశీస్సులు... దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాలకు చెందిన వివిధపార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. కూసుమంచి మండలం యర్రగడ్డ తండా సర్పంచ్ జర్పుల అనసూర్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జర్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో యర్రగడ్డ తండా గ్రామానికి చెందిన సుమారు 300 కుటుంబాలు కాంగ్రెస్ లోకి చేరాయి. బోడియా తండా బాణోతు వెంకన్న ఆధ్వర్యంలో సుమారు 100కుటుంబాలు చేరాయి. అదేవిధంగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ అయితగాని రామ్ గోపాల్, జీళ్ల చెర్వు దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ ముద్రబోయిన సత్యనారాయణ, మత్స్యశాఖ సొసైటీ చైర్మన్ ముద్రబోయిన వెంకటనర్సయ్యతో పాటు మరికొన్ని కుటుంబాలు జిల్లా నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. గన్యా తండా నుంచి 20 కుటుంబాలు, మల్లేపల్లి గ్రామం నుంచి 20 కుటుంబాలు కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డు, 40వ డివిజన్ లో నివసిస్తున్న సుమారు 100కు పైగా ఒరిస్సాకు చెందిన మైనారిటీ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. ముత్యాల సురేష్, గుమ్మళ్ల శ్రీనివాస్, ఒరిస్సా మైనారిటీ అధ్యక్షులు షేక్ షెరుద్దీన్, మగుబన్ బాయ్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. గొల్లగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి, మల్లయ్య తదితరులు పొంగులేటి సమక్షంలో పార్టీ రూరల్ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరితో పాటు మరికొంతమంది కూడా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా చేరిన వారందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని పొంగులేటి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, జొన్నలగడ్డ రవి, జూకూరి గోపాలరావు వెంకట్ రెడ్డి, యడవల్లి రామిరెడ్డి, బొల్లం సుధాకర్ రెడ్డి, సర్పంచ్ ఖాదర్ బాబు, సెట్రం నాయక్, ఖలీం, బాణోతు రాములు నాయక్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బోడేపూడి ట్రస్ట్ వ్యవస్థాపకులు బోడేపూడి రాజా



**ఖమ్మం, నవంబర్ 7(మనం బ్యూరో):** బోడేపూడి ట్రస్ట్ వ్యవస్థాపకుడు బోడపూడి రాజా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ అభివృద్ధి పనులకు, పథకాలకు ఆకర్షితులై సోమవారం హైదరాబాదులో రేణుక చౌదరి సమీక్షంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి రాజాను ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు తుమ్మల నాగేశ్వరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జావీద్ తో పాటు మరికొందరిని మర్యాదపూర్వకంగా రాజా కలిశారు. ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. ఖమ్మం అభివృద్ధి అంటేనే తుమ్మలని ఆయన హయాంలో ఎంతో అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. ఖమ్మంలో పదికి పది కాంగ్రెస్ రావడం ఖాయమని పేర్కొన్నారు .

# ఆలిండియా మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులుగా మందా వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నిక



**ఖమ్మం, నవంబర్ 7(మనం న్యూస్):** పంజాబ్ రాష్ట్రం లుదియానాలో నవంబర్ 4,5వ తేదీల్లో జరిగిన ఆలిండియా మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఖమ్మం జిల్లా వాసి ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న మందా వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జాతీయ సమితి సభ్యులుగా ఎన్నిక కావడానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. రవిచంద్ర రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ పి.వెంకటయ్య, పి. నర్సింగరావు, మదురమ్మ లకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా జాతీయ సమితి సభ్యులు మందా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఉద్యగ కార్మిక సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం కనీస వేతనాలు అమలుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక చట్టాల సవరణకు ఎనిమిది గంటల పని దినాల అమలుకై ఇ.యస్.ఐ. ఫి.ఎఫ్ మున్సిపల్ కార్మికులకు పకడ్బందీగా అమలు కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నట్లు భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాల నిర్వహణకు జాతీయ సమితి పిలుల్లో చురుగ్గా పాల్గొంటానని తెలిపారు.

# ప్రేమించి మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**పాల్వంచ, నవంబర్7(మనం న్యూస్ ):** ప్రేమించి పెళ్లి చేసుకుంటానని యువతిని శారీరకంగా లోబర్చుకుని.. మొహం చాటేసిన వ్యక్తిపై గ్రామీణ స్టేషన్ లో కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా వున్నాయి. మండల పరిధి సీతానగర్ కాలనీ కి చెందిన 25 సంవత్సరాల యువతి హైదరాబాద్ లో నర్సింగ్ చదువు తోంది.మణుగూరు కు చెందిన సాయికుమార్ ప్రేమించి పెళ్లి చేసుకుంటానని యువతిని లోబర్చుకున్నాడు. ఎంతకీ పెళ్లి చేసుకోకపోవడంతో మోసపోయానని బాధిత యువతి గ్రహించింది. మంగళవారం గ్రామీణ పోలీసులకు బాధిత యువతి పిర్యాదు చేసింది. ఎస్సు కార్తీక్ యువకునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేశ్వాపురం నుంచి 40 కుటుంబాలు కాంగ్రెస్ లోకి..



**తిరుమలాయపాలెం, నవంబర్ 7(మనం న్యూస్):** మండలంలోని కేశ్వాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల 40 కుటుంబాల వారు కాంగ్రెస్ లో చేరారు. నియోజకవర్గ నాయకులు చావా శివ రామకృష్ణ ఆధ్వర్యంలో సాయి గణేష్ నగర్ లోని పార్టీ కార్యాలయానికి మంగళవారం రాగా.. కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. అందరికీ పొంగులేటి శీనన్న అండగా ఊటారని అన్నారు. కాంగ్రెస్లో చేరిన వారిలో టీ. నర్సయ్య, రాంబాబు, వెంకటేశ్వర్లు, రాజేందర్, రమేష్, సూరమ్మ తదితరులు ఉన్నారు.

# కారు ప్రచార జోరు

### మీ కష్టాల్లో తోడుంటా మరోసారి అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తా...

### ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు..



**కరకగూడెం నవంబర్ 7 (మనం న్యూస్):** మండలం చిరుమళ్ళ గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులతో కలిసి ఇంటింట ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.నేను మీ బిడ్డను మీ బాధలు సమస్యలను తెలిసిన వ్యక్తిని మీ కష్టాల్లో తోడుంటా ఆపద వస్తే ఆదుకుంటా మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తాను ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో కెసిఆర్ బీమా పథకం ప్రతి ఇంటికి ధీమాగా మారబోతున్నదన ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. మహిళలకు నెలనెల 3 వేలు ఇవ్వడంతో పాటు అన్నపూర్ణ పథకం కిందట రేషన్ షాపు ద్వారా సన్నబియ్యం మహిళా సంఘాలకు మరింత బలోపేతం చేయడం సౌభాగ్య లక్ష్మీ పథకం మహిళలకు ఎంతో మేలు చేస్తుందన్నారు.

ఆసరా పింఛన్లు రానున్న ఐదేళ్లలో 5 వేలు దివ్యాంగుల పెన్షన్లు 6వేలకు పెంపు వ్యవసాయానికి రైతు బంధు పదహారువేలు పెంపు మహిళలకు గ్యాస్ సిలిండర్ 400కు ఆరోగ్యశ్రీ 15 లక్షలు పెంపు ఇండ్ల స్థలాలు లేని పేదలకు స్థలాలు అగ్రవర్ణ పేదలకు రాష్ట్రంలో 119 రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి పథకాలు అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పినపాక నియోజకవర్గం ఎన్నికలలో మరోసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తానని ఆయన కోరారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని మరోసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి సాధించింద అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అని ఆయన అన్నారు ప్రభుత్వ పథకాలు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు, ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి ప్రజల మోసం చేస్తున్నాయని అలాంటి వారిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాయం. నరసింహరావు,మండల అధ్యక్షులు రావుల.సోమయ్య,ఎన్నికల మండల ఇంచార్జీ రావుల. శ్రీనువాస్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు పాయం.రాజబాబు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం టికెట్ సిపిఐకి కేటాయింపుపై కాంగ్రెస్ లో ఆగ్రహజ్వాలలు

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7 (మనం న్యూస్):** కొత్తగూడెం టికెట్ సిపిఐకి కేటాయింపుపై కాంగ్రెస్ లో ఆగ్రహజ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పొత్తుల పేరుతో చాలాకాలం పాటు కాంగ్రెస్ సిపిఐ పార్టీల మధ్య జాప్యం జరుగుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశిస్తున్న టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు లు చివరివరకు టికెట్ తమకు వస్తుందంటే తమకు వస్తుందని కార్యకర్తలకు భరోసా నింపుతూ వచ్చారు. కానీ సోమవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, పొత్తులతో కూడిన జాబితాను విడుదల చేసింది. దీంతో కొత్తగూడెంలో మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న ఎడవల్లి కృష్ణ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం తన నివాసంలో కార్యకర్తలతో సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ పొత్తులలో కొత్తగూడెం సీటు సిపిఐకు కేటాయించడంపై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సంఖ్యాబలం లేని సిపిఐ కు టికెట్ ఎలా ఇస్తారని? ముందు నుంచి బీసీ కోటాలో తనకు టికెట్ వస్తుందని ఆశించిన తనను నట్టేట ముంచారని ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా ఈ ఐదేళ్ల నుండి పార్టీ జెండాను మోస్తూ, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ, పార్టీ అధిష్టాన నిర్ణయించిన కార్యక్రమాలను తన సొంత ఖర్చులతో నిర్వహిస్తూ, 45 వేలకు పైగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వాలను చేర్పించి, 10 లక్షల రూపాయలను పార్టీ అధిష్టానానకు కట్టానని, ఇంత శ్రమ పడ్డ తనను మరచి కొత్తగూడెం సీటు సిపిఐ కు కేటాయించటం ముమ్మాటికి బీసీలను కించపరిచినట్లేనని, బీసీలకు కాంగ్రెస్లో సముచితమైన స్థానం లేదని విమర్శించారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ వాళ్ళం ఓట్లు వేస్తాం.. కానీ ఖమ్మంలో సిపిఐ పార్టీ వారు కాంగ్రెస్కు ఓటు వేస్తారా వెయ్యరు వారు టిఆర్ఎస్ అభ్యర్థికే ఓటు వేస్తారు అంటూ ఘాటు పదజాలం వాడారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎట్టి పరిస్థితుల్లో ఓట్లు సిపిఐ కు పడవని, కాంగ్రెస్ అధిష్టానం కొత్తగూడెం సీటుపై పునరాలోచించి, అహర్నిశలు పార్టీ కోసం పాటుపడ్డ తనకు టికెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎట్టి పరిస్థితుల్లో తాను నేడు నామినేషన్ వేస్తానని, కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించకపోతే, కాంగ్రెస్ పార్టీలో తన భవిష్యత్తుకు భరోసా రాని పక్షంలో రెబల్ అభ్యర్థిగా బరిలో నిలబడతానని ఎడవల్లి స్పష్టం చేశారు.

## అభివృద్ధిని చూసే బీఆర్ఎస్లో చేరికలు....

### బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరావు...



**అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 07 (మనం న్యూస్):** అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామ పంచాయతీ లో కాంగ్రెస్ నాయకులు చెరుకూరి ప్రసాద్, గుడిమెట్ల రాంబాబు,బలగాని వెంకన్న పలు కుటుంబ సభ్యులు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో కోత్తూరు వెంకటేశ్వరరావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా కండువాలు కప్పుకొని బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో జంగల ఉమా మహేశ్వరరావు,చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు లో మారిపోనున్న సమీకరణాలు

### - పొంగులేటి ఆధ్వర్యంలో నేడు భారీ చేరికలు

భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7 (మనంప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాలోతు రాందాస్ నాయకులు ప్రకటించిన అనంతరం జూలూరుపాడు మండలంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. నేడు పొంగులేటి సమక్షంలో పలు పార్టీల నుండి ప్రజాప్రతినిధులు నాయకులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత ఎన్నికల సీజన్లో ఏ క్షణానికి ఆ క్షణం రాజకీయ సమీకరణ వేగంగా మారిపోతున్నాయి. అందరికంటే ముందుగా రాష్ట్ర పాలక పార్టీ బిఆర్ఎస్ అసెంబ్లీ స్థానాలలో తన అభ్యర్థులను ప్రకటించింది. ప్రధాన ప్రత్యర్థి పార్టీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, పొత్తులు తేలక కొన్ని స్థానాలలో ఆలస్యంగా తన అభ్యర్థులను ప్రకటించింది. ఇక వైరా నియోజకవర్గ విషయానికి వస్తే ప్రస్తుత ఎమ్మెల్యే లావుడియా రాముల నాయక్ గత ఎన్నికలలో కాంగ్రెస్ టికెట్ నాశించి భంగపడి ఇండిపెండెంట్గా బరిలోకి దిగి, అప్పటి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గత ఎమ్మెల్యే మదన్లాల్ పై విజయం సాధించారు. ఆ తర్వాత కొద్ది కాలానికే ఇండిపెండెంట్గా గెలిచిన లావుడియా రాముల నాయక్ అధికార పార్టీ బి ఆర్ ఎస్ లో చేరారు. దీంతో జూలూరుపాడు మండలంలో అధికార పార్టీలోనే రెండు గ్రూపులుగా నాయకులు క్యాడర్ విడిపోయారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఎన్నికలలో సిట్టింగ్ ఎమ్మెల్యే రాములు నాయక్ ను కాదని, మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించింది. బిఆర్ఎస్ లో అందరూ కలిసి పని చేయాలని నిర్ణయించినప్పటికీ, ఇరువర్గాలు ఎడమొహం పెడముఖంగా ఉంటున్నాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎమ్మెల్యే అభ్యర్థి మదన్లాల్ తమకు కనీసం సమాచారం ఇవ్వడం లేదని కొందరు నాయకులు సర్పంచులు ప్రెస్ మీట్ లు పెట్టి మరి తమ అసహనాన్ని వెల్లడించారు. ఈ నేపథ్యంలో నేడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జూలూరుపాడు రానున్నారు. ఈ నేపథ్యంలో జూలూరుపాడు లోని ఆర్కే ఫంక్షన్ హాల్ లో భారీ సంఖ్యలో ఇతర పార్టీల నుండి ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు సుమారు 500కు పైగా పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు, ఈ చేరికలు అన్ని పార్టీల కంటే బిఆర్ఎస్ పార్టీకే తీవ్ర నష్టం చేకూరుస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్నారు. వైరా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ గెలుపు కోసం తామంతా కృషి చేస్తామని వారు ప్రకటించారు.

# కండువాలు కప్పి కాంగ్రెస్లోకి ఆహ్వానించిన పొంగులేటి

### బీఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల నుంచి పలువురు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

### టిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే గెలిచే ఎమ్మెల్యే ఒకరైతే షాడో ఎమ్మెల్యే మరొకరు ఉంటారు విమర్శించిన పొంగులేటి

**ఇల్లందు నవంబర్ 07 (మనం న్యూస్):** ఇల్లందు మండలం రాగబోయిన గూడెం గ్రామంలో మంగళవారం వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఇల్లందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పులి సైదులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు.ఈ ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆపార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో-చైర్మన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జెడ్పీ చైర్మన్.కోరం కనకయ్య,మాజీ ఎమ్మెల్సీ బాలసానిలక్ష్మి నారాయణ, లుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్, ఎన్డీ పార్టీల నుండి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరిన మీ అందరికిమనుసుపూర్తిగా స్వాగతం పలుకుతున్నాము అని, మీరు అందరూ వచ్చే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తే ఎం.ఎల్.ఎ లు ఇద్దరు ఉంటారు హరిప్రియ, హరిసింగ్.లు అని,అదే కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే కోరం కనకయ్య ఒక్కడే ఎం.ఎల్.ఎ గా ఉంటాడు అని ఎద్దేవ చేశారు. అలాగే





ఇల్లందు అసెంబ్లీ టికెట్ కనకయ్యకు కేటాయించినందుకు ఏఐసీసీ పెద్దలకు,పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ధనియాలపాడు సర్పంచ్ నునవాత్ తిరుపతి బి ఆర్ ఎస్ పార్టీ), రాగబోయిన గూడెం సర్పంచ్ కునుసోత్ జానకి, ఆమె కుమారుడు మాజీ సర్పంచ్ కునుసోత్ రాము సిపిఐ ఎంఎల్- న్యూ డెమోక్రసీ నలుగురు వార్డు స ్ బ , ్ ు య ల ు బొల్లినర్సమ్మ,నారాయణ పురం,1వ వార్డ్, జోగా కృష్ణ నారాయణ పురం, బి ఆర్ ఎస్ పార్టీ,2వ వార్డ్,మోగిలి నరేష్ కొత్తగుంపు, సిపిఐ ఎంఎల్- న్యూ డెమోక్రసీ లక్ష్మి,. సిపిఐ ఎంఎల్- ఎన్ డి వారితో పాటుగా 500 మందికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, కోరం అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడుగా కె.వి.రంగా కిరణ్ నియామకం

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7 (మనం ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా కుంచె వెంకట రంగా కిరణ్ ను నియమిస్తూ భారతీయా జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి. ఉత్తర్వు జారీ చేసారు. గత బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) కొద్దికాలం క్రితం తెలంగాణ సీఎం కేసీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. అప్పటినుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. బిజెపి పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా రంగా కిరణ్ కు పేరు ఉంది. పార్టీ కార్యక్రమాలను తూచా తప్పకుండా పాటించడం, కొత్తగూడెం పట్టణంలో జిల్లాలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు చేరువుగా ఉంటున్నారు, ఈ నేపథ్యంలో ఖాళీగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్ష పదవి చేపట్టడంతో, జిల్లాలో భారతీయ జనతా పార్టీ బలం పుంజుకుంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా కె.వి.రంగా కిరణ్ మాట్లాడుతూ, బీజేపీ సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై, నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని అన్నారు. తనకు జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి కు కృతజ్ఞతలు తెలిపారు. కె.వి.రంగా కిరణ్ బీజేపీ జిల్లా అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా జిల్లా నాయకులు, కార్యకర్తలు కెవి రంగాకిరణ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 13 నామినేషన్లు

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు జరుగుతున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి మంగళవారం (13) నామినేషన్లు దాఖలయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. దాఖలైన నామినేషన్ల వివరాలను ఆమె వెల్లడించారు. పినపాక 110 (ఎస్టి )అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు నామినేషన్లు, ఇల్లందు 111 ( ఎస్టి ) నియోజకవర్గం నుంచి ఐదు నామినేషన్స్, కొత్తగూడెం (117)జనరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాలుగు, భద్రాచలం 119 ( ఎస్టి ) రెండు నామినేషన్లు సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు స్వీకరించినట్లు ఆమె పేర్కొన్నారు. అశ్వరావుపేట 118 ( ఎస్టి )కు ఎలాంటి నామినేషన్ దాఖలు కాలేదని తెలిపారు. పినపాక అసెంబ్లీ నియోజకవర్గానికి ఈసం కృష్ణ సెట్టు ( స్వతంత్ర అభ్యర్ధి) రంగయ్య పూనెం , (స్వతంత్ర అభ్యర్థి) ఇల్లందు నియోజకవర్గానికి కనకయ్య కోరం ( కాంగ్రెస్ పార్టీ) అభ్యర్థిధరావత్ రవీంద్ర నాయక్ ( బిజెపి పార్టీ ) అభ్యర్థి, లకావత్ ప్రసాద్ ( విద్యార్థుల రాజకీయ పార్టీ) అభ్యర్థి, రాంబాయి అలియాస్ హరిప్రియ బానోత్ ( బిఆర్ఎస్ పార్టీ) అభ్యర్థి, నమోదర్ కుమార్ అంగోత్ ( స్వతంత్ర అభ్యర్థి). నమోదు కుమార్ అంగోత్ ( కాంగ్రెస్ పార్టీ) అభ్యర్థి, నామినేషన్లు దాఖలు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గానికీ మాలోత్ శ్రీనివాస్ , ( స్వతంత్ర అభ్యర్థి), రమణారెడ్డి సూరెడ్డి ,( బిజెపి పార్టీ), లెనిన్ కల్తీ ( స్వతంత్ర అభ్యర్థి ), సురేందర్రావు లక్కినేని ( జనసేన పార్టీ), నామినేషన్లు దాఖలు చేశారని, భద్రాచలం నియోజకవర్గం మారం తిరుపతమ్మ ( స్వతంత్ర అభివృద్ధి ) రవ్వ భద్రమ్మ ( ధర్మ సమాజ్ పార్టీ ) నామినేషన్లు దాఖలు చేశారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు.



## 4.35 లక్షల విలువైన గంజాయి పట్టివేత

**భద్రాచలం, నవంబర్ 7 (మనం న్యూస్ ):** భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ ఉత్తర్వుల మేరకు మంగళవారం ఉదయం కూనవరం చెక్ పోస్ట్,భద్రాచలం వద్ద విజయ లక్ష్మి ఎస్సై, పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ కు చెందిన మామిండ్ల విజయ్ కుమార్, తుమ్మ కొమ్మ రాకేష్ ,తుమ్మ కుంట ప్రవీణ్ లు హైదరాబాద్ లో కూలి పనులు చేసుకుంటున్నారు, వీరు మోటార్ సైకిల్ పై 16 కిలోల గంజాయి ని ఆంధ్ర ,ఒరిస్సా సరిహద్దులలోనీ సీలేరు పరిసర ప్రాంతాలలో ఒక గుర్తు తెలియని వ్యక్తీ వద్ద కొనుగోలు చేసి హైదరాబాద్ లో చిన్న, చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తుల కు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఇట్టి పట్టుబడిన ముగ్గురు నిందితుల వద్ద నుండి 16 కిలోల గంజాయి ఒక మోటార్ సైకిల్, ఒక సెల్ ఫోనును స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీటి విలువ 4.35 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురిని నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగింది.



# ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి

– రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్




**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7 ( మనం ప్రతినిధి) :** అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల సందర్భంగా మార్గదర్శకాలను పాటిస్తూ విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఎన్నికల పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్ర, ఆర్. బాలకృష్ణన్, రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, అదనపు సీఈఓ లు లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ తదితర అధికారులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల, ఎస్పి డాక్టర్ వినీత్ సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ నామినేషన్స్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని చెప్పారు. అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని చెప్పారు. నవంబర్ 18న రెండవ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్ ఓటరు నమోదు దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో బాగంగా తనిఖీలలో పట్టుబడిన నగదు, బంగారం, ఇతర ఆభరణాలు సీజ్ చేసి ఈ.ఎస్.ఎం.ఎస్ యాప్ లో నమోదు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి నిర్వహించే సమావేశాలు, సభలకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని చెప్పారు. ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని చెప్పారు. ఓటరు స్లిప్పులు పంపిణీ ప్రక్రియ పర్యవేక్షణకు జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ప్రతిరోజు ఓటర్ స్లిప్పుల పంపిణీ పై సమీక్ష నిర్వహించాలని అన్నారు. గతంలో తక్కువ పోలింగ్ నమోదైన పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి పోలింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ప్రింటు, ఎలక్ట్రానిక్, కేబుల్, సిటి, సోషల్ మీడియాలో వచ్చే పెయిడ్ న్యూస్, అడ్వర్ టైజ్ మెంట్లు నిశిత పరిశీలన చేయాలని చెప్పారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు అనుమతులు జారీలో ఎలాంటి జాప్యం జరుగకుండా జారీ చేయాలని చెప్పారు. అనుమతులు జారీ చేయుటపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం తహసీల్దార్ దారా ప్రసాద్, డిటి రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు నామినేషన్ వేయనున్న కూనంనేని

**లక్ష్మి దేవిపల్లి మార్కెట్ యార్డు నుండి ప్రదర్శన**

**తరలి రావాలని శ్రేణులకు పిలుపు**

**హాజరుకానున్న నారాయణ**



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 7 (మనంప్రతినిధి):** సిపిఎం, కాంగ్రెస్ ఇతర ప్రజా సంఘాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా, పార్టీ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు బుధవారం నామినేషన్ వేయనున్నారు. కాంగ్రెస్, సిపిఐ ఒప్పందంలో భాగంగా కొత్తగూడెం స్థానాన్ని సిపిఐకి కేటాయించిన విషయం విధితమే. సిపిఐ రాష్ట్ర సమితి కూనంనేని ని అభ్యర్థిగా ప్రకటించారు. నామినేషన్ ను పురస్కరించుకుని లక్ష్మి దేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్పషా తెలిపారు. పాత్రికేయునిగా ప్రస్థానం డిగ్రీ పూర్తి చేసిన తర్వాత కూనంనేని ప్రస్థానం పాత్రికేయునిగా ప్రారంభమైంది. విశాలాంధ్ర హైదరాబాద్ లో ఆయన సబ్ ఎడిటర్ ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. 1980 దశకంలో కొత్తగూడెంలో విశాలాంధ్ర విలేకరిగా పనిచేసేందుకు వచ్చిన ఆయన అత్యంత చురుకుగా వ్యవహరిస్తూ అనతి కాలంలోనే సమస్యలపై అవగాహన పెంచుకుని ఆయన రాసిన వార్తలు అప్పట్లో తీవ్ర చర్చనీయాంశలయ్యాయి. పార్టీ సభ్యునిగా అత్యంత క్రీయాశీలకంగా వ్యవహరించిన కూనంనేని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1987లో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లో కొత్త గూడెం మండల తొలి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అప్పట్లో ఆయన ఎన్నిక ఒక చారిత్రిక అంశంగా చెప్పుకున్నారు. ఆయన మండలాధ్యక్షునిగా ఉన్న సమయంలో రామాంజనేయ కాలనీ సహా పలు కాలనీలను నిర్మించారు. కొత్తగూడెం పట్టణ విస్తృతికి కృషి చేశారు. జిల్లా పరిషత్ సమావేశంలో తనదైన బాణిలో సాంబశివరావు సమస్యలను ప్రస్తావించి పలువురి ప్రశంసలు పొందారు. 1999, 2004 ఎన్నికల్లో సుజాత నగర్ నుంచి పోటీ చేసిన ఆయన ఓటమి చవి చూశారు. 2009లో కొత్తగూడెం నుంచి అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావును ఓడించి శాసనసభకు ఎన్నికయ్యారు. శాసనసభలో సిపిఐ పక్ష ఉప నాయకునిగా పనిచేసిన కూనంనేని బయ్యారం సహా పలు సమస్యలను ప్రస్తావించి ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. బయ్యారం ఐరన్ ఓర్ పోరాటం సెగ కేంద్రాన్ని తాకిన విషయం ఉమ్మడి రాష్ట్ర ప్రజలు ఇంకా మరచిపోలేదు. 2014లో ఓటమి చెందిన కూనంనేని 2018 ఎన్నికల్లో సిపిఐ, కాంగ్రెస్ మధ్య అవగాహన ఉండడంతో కొత్తగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. 2023 సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ ఒప్పందంలో భాగంగా సిపిఐకి కొత్తగూడెం స్థానం కేటాయించడంతో కూనంనేని బుధవారం నామినేషన్ వేయనున్నారు.

సాధారణ సభ్యునిగా కమ్యూనిస్టు పార్టీలో చేరిన కూనంనేని కొత్తగూడెం పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షునిగా కూనంనేని పని చేస్తూ రైతాంగ సమస్యలపై అనేక ఆందోళనలు నిర్వహించడంతో పాటు అప్పట్లో ఆయన రైతాంగ సమస్యలపై రాసిన వ్యాసాలు పలువురిని ఆకట్టుకునేవి. 2004లో సిపిఐ ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2009లో శాసనసభకు ఎన్నిక కావడంతో. కార్యదర్శి పదవి నుంచి తప్పుకున్నారు. 2018లో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన కూసంనేని 2020, 2022లో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం జాతీయ సమితి సభ్యులుగా, రాష్ట్ర కార్యదర్శిగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా పని చేస్తున్నారు.

నామినేషన్ కార్యక్రమానికి హాజరు కానున్న ప్రముఖులు ః–

కొత్తగూడెంలో బుధవారం జరగనున్న కూనంనేని సాంబశివరావు నామినేషన్ కార్యక్రమానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు పోట్ల నాగేశ్వరరావు, నాగా సీతారాములు, సిపిఐ నాయకులు పోటు ప్రసాద్, బి. అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్,సిపిఎం నాయకులు కనకయ్యతో పాటు టిజెఎస్ ఇతర ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు హాజరు కానున్నారు.

# చేరికల్లో కారు టాప్ గేర్..

- మూడవసారి అధికారమే లక్ష్యంగా దూసుకుపోతున్న మండల నాయకులు
- మండల వ్యాప్తంగా 300 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక
- రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం.. ఎమ్మెల్సీ తాత మధు



**చర్ల,నవంబర్ 7 (మనం న్యూస్)** నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారధ్యంలో అద్భుతమైన పథకాలు అమలుచేస్తున్నారని, బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటనతో బిఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ పెరిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ భద్రాచలం నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జ్ తాతా మధు అన్నారు.మంగళవారం మండల మండల కేంద్రంలో పద్మశాలి సంఘ అధ్యక్షులు ఈర్ని కృష్ణమోహన్ ( కిట్టు),చింత నాగబాబు, బొజ్జ సాయి ప్రశాంత్, దొడ్డి రమణారావు ఆధ్వర్యంలో పద్మశాలి కుటుంబాలు సుమారు 100 కుటుంబాలు, అలాగే సత్యనారాయణపురం, కలివేరు గ్రామాల్లోని సుమారు 250 కుటుంబాలు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎమ్మెల్సీ తాతా మధు, భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి తాత మధు,తెల్లం వెంకట్రావు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఉద్యమ పార్టీగా, అధికార పార్టీగా, జాతీయ పార్టీగా ఎంతో అభివృద్ధి సాగిస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజాసంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతరపార్టీల నుంచి నేతలు, ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ వైపు పరుగులుపెడుతున్నారన్నారు.

ప్రతిపక్ష నాయకులు పభుత్వ పథకాలు, సంక్షేమం చూసి తట్టుకోలేక అధికార పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. ప్రజలు వాస్తవ పరిస్థితులను గమనిస్తున్నారని, మోసపూరిత నాయకుల మాటలు వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బిఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ;ప్రస్తుతం జలకళ తో దర్శనమిస్తున్నాయని అన్నారు. పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. గ్రామాల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు.భద్రాచలం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ని గెలిపించుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలోడివిజన్ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ,చర్ల మండల అధ్యక్షు కార్యదర్శులు సోయం రాజారావు, పోలిన లంకరాజు, ఎంపీపీ కోదండరామయ్య, సత్యనారాయణపురం పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరాజు, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కొస రాజు రాజా, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణర్జునరావు, ప్రచార కార్యదర్శి కోటేరు శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు తోటమల్ల వరప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు దొడ్డి సూరిబాబు, మండల యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, మాజీ ఎంపీపీ సోయం కృష్ణవేణి,బోళ్ల వినోద్, ఆలం ఈశ్వర్,ఉద్యమకారుడు కోటి నరేష్, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు,ఎస్ డి అజీజ్,తుర్రం రవి, సీతాపతి రాజు, తోట మల్ల రవి, బుల్లబ్బాయి, ఆంబోజి సతీష్, పంభత్తిని రాము, ఆవుల శ్రీకాంత్, పాసిగంటి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతాం...

### సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపు కోసం విస్తృత ప్రచారం




**చర్ల, నవంబర్ 7 (మనం న్యూస్)** వలస ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతామని సిపిఎం అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి వలస ఆదివాసీలకు విజ్ఞప్తి చేశారు. సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూ బక్కచింతలపాడు ఆదివాసి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మచారి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పరచుకొని జీవనం సాగిస్తున్న వలస ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వారికి ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని విద్య, వైద్యం వ్యవసాయ అభివృద్ధి తదితర సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల సంక్షేమానికి అభివృద్ధికి సిపిఎం కట్టుబడి ఉందని తాము గెలిస్తే అసెంబ్లీ వేదికగా వలస ఆదివాసీల సమస్యలపై ప్రభుత్వంపై పోరాడుతామని పేర్కొన్నారు పులిగుండాల, కుర్నపల్లి, ఎర్రబోరు గ్రామాలలో సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం తో పాటు సభలు సమావేశాలు నిర్వహించారు.ఈ సభల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, పార్టీ మండల కార్యదర్శి కారం నరేష్ మాట్లాడారు అమ్ముడు పోయే వారిని కాకుండా ఆదివాసీల హక్కుల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు నియోజకవర్గ వ్యాప్తంగా 30 వేల ఎకరాల పోడు భూములు పంచి వాటికి హక్కు పత్రాలు సాధించిన ఏకైక పార్టీ సిపిఎం అని గుర్తు చేశారు.వ్యవసాయ కూలీలుగా ఉన్న ఆదివాసీలను రైతులుగా మార్చిన చరిత్ర సిపిఎం కి మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు. కొత్తపల్లి ఆనంద కాలనీ గ్రామాల్లో సిపిఎం మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, పామర్ బాలాజీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. గోదావరి ముంపు బాధితులకు ఇల్లు ఇళ్ల స్థలాలు రావాలంటే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని పోడు నిర్వాసితులకు నష్టపరిహారం కోసం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు సిపిఎం ని గెలిపించడం ద్వారా అన్ని కులాల్లో ఉన్న పేదలకు సంక్షేమ పథకాలు ఎటువంటి పైరవీలు లేకుండా గ్రామసభల ద్వారా ఎంపిక చేస్తామని తద్వారా అసలైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. గుంపెనగుడం, కేశవాపురం గ్రామాలలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు పొడుపుగంటి సమ్మక్క, జిల్లా కమిటీ నాయకులు కొమరం కాంతారావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.గోదావరి వరద బాధితులకు నివాసం కల్పించడంలో అధికార బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే ఇద్దరు విఫలం చెందారని ప్రజల కోసం పనిచేసే సిపిఎం అభ్యర్థిని గెలిపించుకుంటే ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి సుత్తి కొడాలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.పూసుకుప్ప గ్రామంలో పార్టీ మండల నాయకులు దొడ్డి హరినాధ వర్మ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ రామకృష్ణ తదితరులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం సిపిఎం కార్యకర్తలు చర్ల మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. 8వ తేదీన సిపిఎం అభ్యర్థి నామినేషన్ సందర్భంగా భద్రాచలంలో భారీ ర్యాలీతో పాటు బహిరంగ సభ ఉంటుందని సిపిఎం అభిమానులు పోడు సాగుదారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సిపిఎం నాయకులు వీరయ్య, మండల కమిటీ సభ్యులు శ్యామల వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు తాటి కన్నారావు, కారం రాజు, కారం మంగయ్య, సోడి మంగయ్య, కుంజా రాజబాబు,ఇర్ప సత్యం, రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కావ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన రేగా



**కరకగూడెం నవంబర్ 7 (మనం న్యూస్):** మండల పరిధిలోని వట్టంవారి గుంపు గ్రామానికి చెందిన బొడ్డు. కావ్య (20)సంవత్సరాలు ఇటీవల కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడంతో మంగళవారం ఎమ్మెల్యే,బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పినపాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాయం. నరసింహారావు, మండల అధ్యక్షులు రావుల.సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాఘవ ఆర్థిక సాయం



**బూర్గంపహాడ్ నవంబర్ 7 (మనంన్యూస్)** బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర గ్రామ పంచాయతీ లో నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానికుడు ఆకారపు రాఘవ చారి కి రూ 8000/- అర్థిక సహాయం అందించడం జరిగింది. ఇతను స్థానిక బస్టాండ్ సెంటర్లో చిన్న టివి మెకానిక్ షాప్ నిర్వహిస్తున్నాడు.గత నెల 25 వ తేదీన టూ వీలర్ పై వెళుతుండగా మరొక బైక్ వచ్చి అతన్ని డీ కొట్టగా కాలు కి గాయం కావడంతో భద్రాచలం లోని ప్రయివేట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్ళారు. అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి కాలు తొంటి భాగంలో విరిగిందని ఆపరేషన్ చేయడం జరిగింది. వీరిది పేద కుటుంబం , కాలు కు ఆపరేషన్ చేయడం వలన కనీసం 2 నుండి 3 నెలల వరకు లేచి నడిచే పరిస్థితి లేనందున తన వైద్య ఖర్చులు కుటుంబ పోషణ నిమిత్తం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు.ఈ విషయం మా నేస్తం ట్రస్ట్ దృష్టికి రావడంతో ఈ రోజు వారి వద్దకు వెళ్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ 6000/- మరియు ట్రస్ట్ సభ్యులు బిజ్జం వెంకట రామిరెడ్డి నాగలక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు జశ్వంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వారు ట్రస్ట్ కు ఇచ్చిన రూ 2000/- మొత్తం రూ 8000/- ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి ,వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి ,సెక్రటరీ ఇండ్ల వెంకట రాజేష్,జాయింట్ సెక్రటరీ ఆవుల శివ నాగిరెడ్డి,సభ్యులు సోము రఘునాథ్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ బత్తుల రామ కొండారెడ్డి, పేరం రామిరెడ్డి ,ఆవుల నాగార్జున, సంకా సురేష్,కైపు రమేష్ రెడ్డి, డి బాల నారాయణరెడ్డి ,గ్రామస్థులు గుండెబోయిన శ్రీనివాస రావు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన ఉండాలి



**ఇల్లందు నవంబర్ 07 (మనం న్యూస్)** ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో పాగి వెంకన్న కళాబృందం వారిచే మంగళవారం పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఓటు హక్కు వినియోగం అనే అంశంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి శీలం శ్రీనివాస్ , పర్యవేక్షణలో ఓటు వినియోగంపై తెలంగాణ సాంస్కృతిక సారధి పాగి వెంకన్న కళాబృందం వారిచే ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది మరి ముఖ్యంగా సి విజిల్ యాప్ పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అని దాంతోపాటు ప్రజలు నోటుకు మధ్యనికి ప్రలోభాలకు గురి కావద్దని ప్రజలు 100% ఓటు వేయాలని భారత రాజ్యాంగం ప్రకారం మనకు ఇచ్చిన ఓటుతప్పకుండావినియోగించుకోవాలి మీకు నచ్చిన నాయకుడికి ఓటేయాలి లేకుంటే నోట కైనా ఓటు వేయాలని వివరించనైనది. ప్రజలను ప్రలోభాలకు గురి చేసే రాజకీయ నాయకులు ఉన్నారని వారి గెలుపు కోసం ఎంతటి నీచానికైనా ఒడిగట్టి ప్రజలను మభ్యపెట్టి వారి పబ్బం గడుపుకోవడానికి రకరకాల ఆశలు చూపిస్తూ ప్రజలను మోసం చేస్తారని అటువంటి మోసాలకు ప్రజలు మోసపోకుండా మీ ఓటును మీకు గురుతెరిగిన నాయకుడికి ఓటు వేసి మన సార్వభౌమ అధికారాన్ని కాపాడాలని వారు ప్రదర్శనలు ద్వారా ప్రజలను ఉత్తేజపరుస్తూ ఓటు అమ్ముకోకూడదని ప్రజలకు హితవు పలికారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ ఆర్ ఓ, తాసిల్దార్లు, ఆర్ఐ. లుసిబ్బందితోపాటుతెలంగాణ సాంస్కృతిక సారథి టీం సభ్యులు పమ్మి రవి, యంగల కుమారి, బొమ్మెర ముత్యం, గోవింద గురవయ్య, నకిరికంటి వెంకటేశ్వర్లు, కొండ్రు హుస్సేన్, ఆయా ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

## పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఝాన్సీ యశస్విని రెడ్డిజ



**తొర్రూరు నవంబర్ 7 (మనం న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నైన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధములుగా అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాన్ల హనుమా%ళి%డ్ల ఝాన్సీ యశస్విని రెడ్డి కాకిరాల హరిప్రసాద్ రావు అన్నారు. మంగళవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా మండలములోని కొమ్మనపల్లి తండా, చింతలపెల్లి, జీకే తండా, అమ్మాపురం, కానాపురం , జన్మస్థానపురం ,గుర్తూరు, సోమవారం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామాల్లో ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో మంత్రి దయాకర్ రావు మూడుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆమె దుయ్యబట్టారు. డబల్ బెడ్ రూమ్, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం ,దళిత బంధు, గిరిజన బంధు, బీసీ బందు అని చెప్పుకుంటూ కాలం గడిపాడే కానీ అభివృద్ధి చేసింది శూన్యం చేశారు. పాలకుర్తి నియోజకవర్గం నుండి పర్వతగిరికి సాగనంపాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హాయంలో ఇందిరమ్మ ఇల్లు, పేద బడుగు బలహీన వర్గాలకు పంచరాయి భూములను అందజేశారని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పేద ప్రజలకు అండదండగా ఉంటానని ఆమె భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఆమె అన్నారు తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తు తెరిగిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందని సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. మహిళలకు గ్యాస్ ,బస్సులలో ఫ్రీ, వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు ?4000 పెన్షన్ అందిస్తామని భరోసా ఇచ్చారు. దయాకర్ రావు మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలు చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సంతోష్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, సోమరాజశేఖర్ , భూసాని రాము, గజానంద్,ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి, అచ్చిరెడ్డి, మైబూ రెడ్డి, చింతలపల్లి సర్పంచ్ కాటన్ మల్లారెడ్డి, గాండ్ల సంజీవ, వెంకట్ రెడ్డి, వడ్లకొండ కుమార్, కుశాల్, సుధా, ఎల్ల గౌడ్, మహేష్, చంటి, గూగుల్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్యా నాయక్ ఓటమి ఖాయం

## బిజెపి అభ్యర్థి భూక్యా సంగీత నాయక్



**కురవి నవంబర్ 07 (మనం న్యూస్) :** కురవి మండలంలోని అయ్యగారి పల్లి మరియు జి కొత్తూరు గ్రామంలో టిఆర్ఎస్ నుంచి బిజెపిలో ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య సంగీత గారి ఆధ్వర్యంలో సుమారు 150 మంది కార్యకర్తలు చేరడం జరిగింది ఈ సందర్భంగా సంగీత మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన డోర్నకల్ లో రెడ్యా నాయక్ పాలన ను అంతముందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు కురవి మండలంలో ఇప్పటివరకు కూడా ఒక లబ్ధిదారునికి కూడా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకపోవడం దుర్మార్గమైన చర్య ఇప్పటివరకు కేటాయించిన ఇండ్లను టిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు దళిత బందు బీసీ బందు గిరిజన బందు అరులకు ఇవ్వకుండా ధనికులకు మాత్రమే ఇవ్వడం జరిగింది అన్నారు కురవి మండల కేంద్రంలో ఒక గవర్నమెంట్ కాలేజీ ని కూడా ఏర్పాటు చేయని దద్దమ్మ రెడ్యా నాయక్ అని అన్నారు రెడ్యానాయక్ ఏమైనా కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేస్తారని అన్నారు బిజెపికి అవకాశం ఇచ్చి నన్ను గెలిపిస్తే రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కారు వస్తే డోర్నకల్ అసెంబ్లీని అన్ని విధాలుగా కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్ర రావు జిల్లా సెక్రెటరీ చీకటి మహేష్ గౌడ్ అసెంబ్లీ ప్రబారి పాకనాటి దామోదర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పూర్ణచందర్ రెడ్డి మండల అధ్యక్షులు బుడిగ భద్రసేన గౌడ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొనతం పెంటయ్య జిల్లా ఉపాధ్యక్షురాలు భూక్యా కాంతమ్మ జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ శ్రీరామోజు నాగరాజు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ , కార్యకర్తలు అల్లం సాయికుమార్ యాకసైలు భూక్య వాసు నరుకుటి రిషికేశ్ కార్యకర్తలు పాల్గొన్నారు

# సి విజల్ యాప్‌పై అవగాహన కల్పిస్తున్నాం

## జిల్లా శశాంక కలెక్టర్

**మహబూబాబాద్ నవంబర్ 7(మనం ప్రతినిధి):** సి విజల్ యాప్ పై విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఉన్నతాధికారులు కు నివేదించారు. మంగళవారం ఐ డి ఓ సి లోని కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ , రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్, లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అధికారులతో సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక పాల్గొని మాట్లాడారు. జిల్లాలో సి విజిల్ యాప్ పై ప్రజలకు అవగాహన పరుస్తూ అత్యధిక ఫిర్యాదులు స్వీకరించేందుకు జిల్లాలో ఇప్పటివరకు 32 లక్షల వరకు పట్టుకున్నామన్నారు. సువిధ యాప్ ద్వారా అనుమతులు వేగవంతంగా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎ పిక్ కార్డులను త్వరితగతిన ఓటర్లకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హోమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసిన వారి వివరాలతో పర్యవేక్షణ చేపడతామన్నారు. ఫారం 12 డి క్రింద చేసిన రైల్వే, ఆర్టీసీ , బిఎస్ఎన్ఎల్ , ఆర్టిఏ, ఇన్సూరెన్స్ సిబ్బందికి అందజేసిన దరఖాస్తులను వెంటనే తెప్పిస్తున్నామన్నారు. బ్యాలెట్ యూనిట్స్ నామినేషన్ల వారీగా పరిశీలించి అదనపు బ్యాలెట్ యూనిట్ల కొరకు నివేదిక సమర్పిస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ,జ నామినేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన మేర ఈవిఎం యంత్రాలు సర్దుబాటు చేయాల్సి ఉంటుందని, అవసరమైతే అదనపు బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అందించడం జరుగుతుందని, నవంబర్ 18న రెండవ దశ ఈవీఎం యంత్రాల ర్యాండమైజేషన్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని , ఓటరు స్లిప్పుల పంపిణీ నామినేషన్లు స్వీకరణ ప్రక్రియ ముగిసిన వెంటనే ప్రారంభించాలని, జిల్లాలో ఒక నోడల్ అధికారిని నియమించి ప్రతిరోజు ఓటర్ స్లిప్పుల పంపిణీ పై సమీక్ష నిర్వహించాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ అదనపు ఎస్పీ చెన్నయ్య, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు తహసిల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

## జడాక్టర్ రాజ్ కుమార్ హెచ్ఎం



**తొర్రూరు నవంబర్ 7 (మనం న్యూస్):** ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని డాక్టర్ రాజ్ కుమార్ మరియు కొమ్మనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయిపెల్లి యాకయ్య అన్నారు కొమ్మనపల్లిలో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపులో ఆవాస ప్రాంతంలోని ప్రజలందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటుగా వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తుతో ఉండాలని ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారము మరియు నిలువ నీరు మురికి నీరు లేకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాడ్యా రమేష్ పంచాయతీ సెక్రటరీ లెనిన్ ఏఎన్ఎం శారద ఆశా వర్కర్ నీల అంగన్వాడి టీచర్ సునిత ఆయా గుమ్మీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ అభ్యర్థి

## -డాక్టర్ రామచంద్ర నాయక్



**దంతాలపల్లి, నవంబర్07 (మనంన్యూస్):** కాంగ్రెస్ కార్యకర్తలు లేకుంటే తనకు టికెట్ వచ్చేది కాదని డోర్నకల్ కాంగ్రెస్ అభ్యర్థి జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రచారాన్ని ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ అన్ని మండల,గ్రామాల, బూత్ స్థాయి నాయకులు ,మాజీ ప్రజాప్రతినిధులు,ఉద్యమకారులు కార్యకర్తలతో కలిసి అందరు సమిష్టిగా కలిసి పనిచేయాలని ,మాలోత్ నెహ్రూ నాయక్ తాము కలిసే కార్యక్రమాలలో పాల్గొంటామని అన్నారు.ఈ ఇరవై రోజులు కలిసి కట్టుగా నిద్రాహారాలు మాని పనిచేయాలని,డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు పునర్వైభవం రాబోతుందని, డిసెంబర్ 9 న రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సోనియాకు జన్మదిన కానుకగా ఇవ్వాలని,రెడ్యానాయక్ ను ఈ ఎన్నికల్లో చేసే కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు.ఎన్నికల నిబంధనలను అనుసరించి మాత్రమే కార్యక్రమాలు ఉండాలని అన్నారు. మండల పార్టీ అద్యక్షులు బట్టు నాయక్,లింగా రెడ్డి, రాంరెడ్డి,గురుపాల్ రెడ్డి,రాజశేఖర్,ఆవుల సురేష్,కొమ్మినేని సతీష్,నెమ్మది యాకయ్య, సాదు సాయి రెడ్డి,సాదు లింగా రెడ్డి,తండా రాములు,జాని పాషా,సెగ్గం గణేష్,ప్రసన్న కుమార్, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ లో పోలీసుల విస్తృత తనిఖీలు.

**మహబూబాబాద్ గార్ల నవంబర్ 7(మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గార్ల బయ్యారం సిఐ బాబూరావు ఎస్ఐ వెంకన్న ఆద్వర్యంలో మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ప్రయాణికిని వద్ద ఉన్న బ్యాగులను సంచులను క్షుణ్ణంగా పరిశీలించి పంపించడం జరిగిందన్నారు. ఎన్నికలలో సమయం దగ్గర పడుతుండటంతో అక్రమంగా డబ్బులు మద్యం తరలించే అవకాశం ఉన్నందున ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు అన్నారు.ఈ తనిఖీలలో సిఐ బాబూరావు ఎస్ఐ వెంకన్నలతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌ను బొంద పెట్టడమే మా లక్ష్యం



**మహబూబాబాద్ గార్ల నవంబర్ 7(మనం న్యూస్) :** 33 జిల్లాలో ఉన్నటువంటి ఉద్యమకారులను బ్రతికి ఉండగానే సమాధి చేసిన ఘనత కేసిఆర్ కి దక్కిందని జరగబోయే ఎన్నికలలో ఉద్యమకారులు ఏకమై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఓడించి పార్టీని బొంద పెట్టడమే ఏకైక లక్ష్యమని గార్ల మండల ఉద్యమకారులు అన్నారు.మంగళవారం వర్తక సంఘ ఫంక్షన్ హాల్ లో గార్ల మండల ఉద్యమకారులు సమావేశం ఏర్పాటు చేసుకొని కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యని గెలిపించే వరకు ఉద్యమకారులందరూ పోరాటం చేస్తామని ఏకగ్రీవంగా నిర్ణయించారు.అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నియంత నిరంకుశ పాలనకు చరమగీతం పాడే వరకు నిద్రపోమని ఉద్యమకారుల సత్తా ఏంటో చూపిస్తామని టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి అధికారం చేపట్టి పది సంవత్సరాలు వరకు ఉద్యమకారులని వాడుకొని వదిలేసిన నీచమైన చరిత్ర కేసిఆర్ దన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో పార్టీలు మారినటువంటి హరిప్రియ ఎమ్మెల్యే ఉద్యమకారులను ఈరోజు వరకు కూడా గుర్తించకపోవడం సిగ్గుచేటు అని ఉద్యమకారులు అన్నారు. పోరాటాల పురిటి గడ్డ గార్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని 250 గజాల ఇంటి స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇప్పిస్తామని గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ హామీ ఇచ్చినందున నేటి నుండి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించే వరకు అహర్నిశలు పనిచేస్తామని ఉద్యమకారులు అన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఉద్యమకారులు శీలంశెట్టి ప్రవీణ్ , టిఆర్ఎస్వి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోడేటి శీను గౌడ్, టిఆర్ఎస్వి ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోమరాజ జగదీష్, గార్ల మండలం ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఇల్లందు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం



**గార్ల నవంబర్ 7 (మనం న్యూస్):** ఇల్లందు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు ధనియాకుల రామారావు పార్టీ శ్రేణులు అన్నారు. ఇల్లందు అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోరం కనకయ్యను అధిష్టానం ప్రకటించడంతో మంగళవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ కోరం కనకయ్య నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్యను అభినందించి శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ఇల్లందుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కోరం కనకయ్యను ప్రకటించడం సంతోషకరమన్నారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతున్నదని కోరం కనకయ్య గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల కుమార్ గౌడ్ ,శ్రీనివాస్ నాయక్, పృధ్వి నాయక్ ,ఎర్రగడ్డ శ్రీనివాస్, జడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి, గుండా వెంకట్ రెడ్డి, భూక్య నాగేశ్వరరావు ,హతిరం,వీరేందర్, వీరస్వామి,రవి, అశోక్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధనకై పోరాడదాం

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు వేంకన్న పిలుపు.

**మహబూబాబాద్ జిల్లా కురవి నవంబర్ 07 (మనం న్యూస్):** భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వేంకన్న పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామంలోని కామ్రేడ్ హచ్చన్న, స్థూపంపై సబ్ డివిజన్ కార్యదర్శి గుజ్జు దేవేందర్ జెండా ఎగరవేయడం జరిగింది. లింగన్న స్తూపం పైన న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎస్ కే బాబన్న జెండా ఆవిష్కరించారు. న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకులు సామ పాపయ్య అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వేంకన్న మాట్లాడుతూ... విప్లవోద్యమంలో నవంబర్ మాసంలోనే అనేకమంది వీరులు అమరులయ్యారు కనుక ప్రతి సంవత్సరము ఒకటి నుండి తొమ్మిది వరకు సంస్మరణ సభలను నిర్వహించు కుంటున్నాం వారి ఆశయం దున్నే వాడికి భూమి కావాలి, పీడిత రాజ్యం రావాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు యాకన్న, నాయకులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి





### జిల్లా కలెక్టర్ శశాంక

**మహబూబాబాద్, నవంబర్ 7(మనం న్యూస్):** విలువలతో కూడిన విద్యను అభ్యసించాలంటే ప్రణాళిక అవసరమని ఆరవ తరగతి నుండి లక్ష్యాన్ని రూపొందించుకుంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ శశాంక విద్యార్థిని విద్యార్థులకు ఉథ్భోధన చేశారు. మంగళవారం కలెక్టర్ డోర్నకల్ మండలంలో విస్తృతంగా పర్యటించారు . ముందుగా డోర్నకల్ మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో దాతలు, మాణిక్యమ్మ అందించిన 3 లక్షల రూపాయలతో పాఠశాలలో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అధికారులు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. గొల్ల చర్ల ,పెరుమాళ్ళ సంకీస గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా డోర్నకల్ జడ్పీ హైస్కూల్లో ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించడంపై మార్గ నిర్దేశనం చేశారు.నాణ్యత ప్రమాణాలతో విద్యను అభ్యసించాలని తెలిపారు. తానుగూడ ఒకప్పుడు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాల నుండే విద్యను అభ్యసించి కలెక్టర్ స్థాయికి ఎదిగానని అందుకోసమే పాఠశాలలో కార్యక్రమాల పట్ల ఇష్టత చూపుతున్నట్లు తెలియజేశారు.చిన్నతనం నుండే లక్ష్యాన్ని రూపొందించుకొని ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసిస్తే తప్పనిసరిగా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తామని తెలియజేశారు.

పూర్వ విద్యార్థులుగా ఈ పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థానాల్లో ఉన్నవారు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రంథాలయాలను వినియోగించుకోవాలని విద్యార్థులకు తెలియ చెప్పారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తూ పెయింటింగ్ పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. అనంతరం గొల్ల చర్ల ప్రైమరీ స్కూల్ , పెరుమాళ్ళ సంకీస లోని జడ్పీ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల వసతులను సందర్శించి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పరిశీలించారు . వెబ్ కాస్టింగ్, ర్యాంపులు, లైటింగ్, పోలింగ్ కేంద్రాల గదులలోని ఏర్పాట్లు పర్యవేక్షించారు. మార్పులు చేర్పులపై అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారు. గొల్ల చర్ల , పెరుమాళ్ళ సంకీస స్కూల్స్ లలోని శిధిల భవనాలు తొలగించేందుకు ప్రతిపాదనలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, శ్రీరాములు , సుధాకర్, డోర్నకల్ తాసిల్దార్ నాగ భవాని, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, పంచాయతీరాజ్ డిఇ మహేష్, డోర్నకల్, పెరుమాళ్ళ సంకీస జడ్పీ హై స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, రామ్మూర్తి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్ రావు పతనం మొదలైంది

### ఎమ్మెల్యే స్థాయి నుండి గ్రామస్థాయికి పరిమితం చేసిన నిన్ను వదిలిపెట్టేది లేదు

### 9న రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

### కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి



**పెద్దవంగర, నవంబర్ 7, ( మనం న్యూస్):** పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావు పతనం మొదలైందని
మాజీ మంత్రి నెమరుగొమ్ముల యతిరాజారావు కుమారుడు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, ప్రస్తుత సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు అన్నారు. సోమవారం రాత్రి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ప్రవీణ్ రావు, మహబూబాబాద్ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు నెహ్రూ నాయక్, మాజీ ఎంపీపీ బానోత్ జ్యోతి వెంకన్న,పోచంపల్లి ఉప సర్పంచ్ చంద్రశేఖర్ లతో పాటు ముఖ్య నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించారు. అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ మంత్రి యతి రాజారావు కుమారుడు ప్రవీణ్ రావు సేవలు కాంగ్రెస్ పార్టీకి ఎంతో అవసరమనే ఉద్దేశంతో పార్టీలోకి రావాలని ఆహ్వానిస్తున్నామని,పాలకుర్తిలో కారు ఖాళీ అయిందని, మీరంతా ఏకమై కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ.. బై.. బై.. బావ అంటూ దయాకర్ రావును ఉద్దేశించి ప్రసంగం మొదలు పెట్టారు. వద్దేకొత్తపల్లితోనే నీ పతనం మొదలైందని పాలకుర్తి నుండి పర్వతగిరి పంపే దాకా నిద్రపోనని దయాకర్ రావుకు సవాల్ విసిరారు. ఇక కాస్కో దయాకర్ రావు చూసుకుందాం నన్ను రాజకీయాలలోనే లేకుండా చేద్దామనుకున్నావు, కానీ వద్దేకొత్తపల్లి ప్రజలు నన్ను నిండు మనసుతో దీవించి పునర్జన్మనిచ్చి రాజకీయాలలోకి వదిలారు, వారికి నేను జన్మజన్మల రుణపడి ఉంటానని భావోద్వేగానికి లోనయ్యారు, పాలకుర్తి నియోజకవర్గంలో మూడు పర్యాయాలు గెలిచినా అభివృద్ధి మాత్రం శూన్యమని ప్రజలు గమనించారు కాబట్టే నిన్ను ఇంటికి పంపేందుకు కంకణం కట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఝాన్సీ రెడ్డి గారి ఆహ్వానం మేరకు నేను నాతో పాటు అనుచర గనంతో తొమ్మిదో తారీఖున రేవంత్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరతానని తెలిపారు, కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపును ఎన్ని కుయుక్తులతో దయాకర్ రావు అడ్డుకున్నా కూడా ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, బాపిరెడ్డి, విజయ్ పాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, తోటకూరి శ్రీను, పూర్ణచందర్, శ్యామ్, మల్లేష్, రమేష్, అనిల్, యాకన్న,స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**తొర్రూరు నవంబర్ 7 (మనం న్యూస్):** తొర్రూరు మండలం వెలికట్ట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ వినయ్ బాబు జ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్యమైన నాయకులు పాలకుర్తి నియోజకవర్గం నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి గారు మాట్లాడుతూ పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్ రావు ను ఓడించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ సైనికుల పనిచేయాలని



కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వాళ్ళు జవెలికట్ట గ్రామ ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, దొడ్డ వినయ్ బాబు, కుల సంఘాల జేఏసీ కన్వీనర్ వెంకన్న గౌడ్ ఎస్ఎంసి చైర్మన్ మడిపెద్ది సారయ్య, బిఆర్ఎస్వి కేయూ గొల్లపల్లి మహేష్, అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,యాకూబ్ 160 మంది నాయకులు తదితరులు చేరారు ఈ కార్యక్రమంలో సునీత రాజేందర్ ,బందు వెంకన్న, సంజీవ, జంపయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజలు సంతలో గొర్రెలు కాదు కేసీఆర్...!

- వారికి ఎవరిని నమ్మాలో తెలుసు
- నన్ను ఓడించేందుకు 100కోట్లు కందాలకు పంపించావ్
- ప్రజల దగ్గర దోచుకున్నదాన్నే వారికి తిరిగి పంచుతున్నావ్
- ఖమ్మం రూరల్ మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి

**ఖమ్మం రూరల్ , నవంబర్ 7(మనం న్యూస్):** ప్రజలను సీఎం కేసీఆర్ సంతలో గొర్రెల్లా భావిస్తున్నాడని... కానీ ఆ ప్రజలకు ఎవరిని నమ్మాలో... ఎవరి పక్షాన ఉందాలో తెలుసునని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని గొల్లగూడెం, బారుగూడెం, ఆరెంపుల, చింతపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ... ఓట్లు అభ్యర్థిస్తూ... కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ముందుకు సాగారు. ప్రతి గ్రామంలోనూ పొంగులేటికి ఘనస్వాగతం లభించింది. సీపీఐ శ్రేణులు కూడా కాంగ్రెస్ కు మద్దతుగా ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో పొంగులేటి ప్రసంగిస్తూ నన్ను ఓడించేందుకు కేసీఆర్ కందాల ఉపేందర్ రూ. 100కోట్లు పంపించాడని ఆరోపించారు. ప్రజల దగ్గర దోచుకున్నదాన్నే వారికి తిరిగి పంచేందుకు బీఆర్ఎస్ సిద్ధమయ్యాయిందన్నారు. లక్ష కోట్లు దోచుకున్న నామమాత్రపు సొమ్మును ప్రజలకు పంచుతున్నారని ఆరోపించారు. అవి ప్రజలవేనని వాటిని తీసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దీవించాలని కోరారు. శీనన్నగా నన్ను ఎంతగానో అభిమానిస్తున్నారో... అంతకు మించిన ఆధారాభిమానాలు వారిపై తనకు ఉన్నాయని ప్రజలను ఉద్దేశించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, బండి జగదీష్, బైరు హరినాథ్ బాబు, కన్నెతి వెంకన్న, గరిక పాటి వెంకట్రావ్, శివా రెడ్డి, చింతమళ్ల పద్మ, ముత్యం చిన్న కృష్ణారావు, మాదాల తిరుపయ్య, సత్తి ఉప్పలయ్య, మారుతి వెంకన్న, ధనియాకుల మహేష్, మల్లిఖార్జున్, మారుతి ఉపేందర్, భట్టా బాబు, చింతమళ్ల రవి, బండి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెన్ని కుట్రలు చేసిన గెలుపు మనదే

**మహబూబాబాద్, నవంబర్ 07 (మనం న్యూస్):** గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ బూత్ మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి సత్యవత్ రాథోడ్ గారు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ గారు, జడ్పీ చైర్మన్ కుమారి బిందు గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నుకల నరేష్ రెడ్డి గారు వివిధ పార్టీలకు చెందిన సుమారు 150 మంది మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గూడూరు మండల కమిటీ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల స్థాయి బూత్ కమిటీ సమావేశంలో పాల్గొని కార్యకర్తలను ఉదేశించి మాట్లాడిన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ గారు, గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఏ ప్రభుత్వం చెయ్యని విదంగా పేద ప్రజల అభివృన్నతికి ఎనలేని కృషి %ఔష్ట్రఐ% ప్రభుత్వం చేసిందని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్ నాయక్ గారిని గెలిపిస్తే నిత్యం నియోజకవర్గంలో అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేస్తారని కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గూడూరు మండలాన్ని దత్తత తీసుకుంటానని తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్



నాయక్ గారు మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు రాబోయే 23 రోజుల్లో పార్టీ కోసం కష్టపడండి రాబోయే 5 సంవత్సరాలు నేను మీకోసం కష్టపడుతాను అని తెలిపారు ప్రతి కార్యకర్త డోర్ డోర్ టు తిరగలని బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోని ప్రజలకు తీసుకెళ్లాలని కోరారు, తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు, ఎవరెన్ని కుట్రలు చేసిన 3వ సారి గెలిచేది మనమే అని తెలిపారు అనంతరం గూడూరు మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణ రెడ్డి గారి జన్మదిన వేడుకను మంత్రి ఎమ్మెల్యే గారి సమక్షంలో జరపడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బిరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జడ్పీ కోఆప్షన్ ఎండి ఖాసీం, మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకట కృష్ణ రెడ్డి, నుకల సురేందర్, వైస్ ఎంపీపీ అరే వీరన్న, మహిళ నాయకురాలు సమ్మక్క, సర్పంచ్ ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావు, బొడా కిషన్, సంపత్ రావు, నరసింహ నాయక్, వేణుగోపాల్ రెడ్డి, సోము నాయక్, శివ, రవి, ఎల్లయ్య, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, వివిధ గ్రామ బూత్ కమిటీ సభ్యులు తదితరులు, పాల్గొన్నారు

# రెడ్యా నాయక్ అరాచకాలను ప్రజలు తిప్పి కొట్టాలి

## మాలోత్ నెహ్రూ నాయక్ నాతో కలిసి పని చేస్తారు
## డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రనాయక్

**మహబూబాబాద్ జిల్లా కురవి నవంబర్ 07 (మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అరాచక పాలన కొనసాగిస్తూ తన అనుచరులతో ప్రజలను భయా భ్రాంతులకు గురి చేస్తూన్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా రెడ్యానాయక్ అరాచకాలను తిప్పి కొట్టాలని డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జాటోత్ రామచంద్రనాయక్ ఉద్ఘటించారు. మంగళవారం మండల కేంద్రంలోని వీరభద్ర స్వామి ఆలయంలో కి పెద్ద ఎత్తున కార్యకర్తలతో చేరుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం బీఫామ్ తో వీరభద్ర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఏర్పాటుచేసిన కార్యకర్తల ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ
కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం ఉత్కంఠ భరితంగా ముగ్గురు నేతల మధ్య తీవ్ర పోటీపడ్డ నేపద్యంలో కాంగ్రెస్ కార్యకర్తల ఆశీర్వాదంతో ఆయన కే కాంగ్రెస్ పార్టీ టికెట్ దక్కిందని అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రెడ్యా నాయక్ రాక్షస పాలన అంత మొందించడమే లక్ష్యం గా కార్యకర్తలు మండలాల అధ్యక్షుల దిశా నిర్దేశంతో గ్రామాల్లో కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్యే రెడ్యానాయక్ తనకు



టికెట్ రావద్దని ఎన్నో ప్రయత్నాలు చేశారని,కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి రెడ్యా నాయక్ అరాచకాలను గ్రామాలలోకి తీసుకెల్లి రెడ్యానాయక్ నిజ స్వరూపం ప్రజలకు తెలిసేలా వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించి బంగపడ్డ మాలోత్ నెహ్రూ నాయక్ తనతో కలిసి వచ్చి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భారత్ చందర్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు అయ్యప్ప రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, అంబటి వీరభద్రం, ఆవిరే మోహన్రావు, టౌన్ ప్రెసిడెంట్ రాజేందర్, మండల నాయకులు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ రోడ్ షో నిర్వహించుకుందాం

## - నాయకన్ గూడెం కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి

**కూసుమంచి, నవంబర్ 7(మనం న్యూస్):** పాలేరులో పొంగులేటి శీనన్న భారీ మెజారిటీ, ఇతర చోట్ల కాంగ్రెస్ అభ్యర్థుల విజయాలను కాంక్షిస్తూ కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ త్వరలో రోడ్ షో కి వస్తారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తెలిపారు. నాయకన్ గూడెంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రియాంక గాంధీ రోడ్ షో జిల్లా సరిహద్దు అయిన నాయకన్ గూడెం, పాలేరు మీదుగానే మొదలవుతుందని ప్రకటించారు. అనంతరం వార్డు సభ్యులు లిక్కి వెంకటమ్మ, నరసయ్య దంపతులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంకా చేరిన వారిలో కాంచని గురవయ్య, ఎండ్లపల్లి ఉపేందర్, రావుట్ల సాయి, కాంతయ్య, శంకర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో భీష్మ చారి, లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మాచారి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో అసంతృప్తి జ్వాలలు..

(మొదటి పేజీ తరువాయి)

వేచ్చి చూడాల్సిందే.

### సత్తుపల్లిలో సంభాని ఆవేదన...

సత్తుపల్లిలోనూ కాంగ్రెస్‌లో అసమ్మతి, అసంతృప్తి నెలకొంది. సత్తుపల్లి టికెట్‌ను మట్టా రాగమయికి కేటాయించడమే అసంతృప్తికి కారణమైంది. మాజీ మంత్రి, సీనియర్ నేత సంభాని సంభాని చంద్రశేఖర్‌కు అధిష్టానం మొండిచేయి చూపింది. తన సీనియారిటీని, సిన్సియారిటీని గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచారానికి దూరంగా ఉంటానని అల్టిమేటం జారీ చేశారు. సంభాని వర్గీయులు మాత్రం మూకమ్మడి రాజీనామాకు పాల్పడ్డారు. ఇదే నియోజకవర్గం నుంచి సీటు ఆశిస్తున్న మానవతారాయ్ కూడా తనకు సీటు ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

### పార్టీ మారిన తాటి...

అశ్వారావుపేట టికెట్ ఆశించిన మాజీ ఎంఎల్ఏ తాటి వెంకటేశ్వర్లు కాంగ్రెస్‌కు షాకిచ్చారు. తనకు టిక్కెట్ దక్కకపోవడంతో పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. ఇన్ని రోజులు కాంగ్రెస్ తరుపున ప్రచారం చేసిన ఆయన ఇప్పుడు పార్టీ మారారు. గతంలో ఆయన బిఆర్ఎస్ నుండే కాంగ్రెస్‌లో చేరారు. ఇక్కడ టికెట్ దక్కకపోవడంతో మళ్లీ బిఆర్ఎస్‌లో చేరారు.